మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 11 సెప్టెంబరు 2024 పేజీలు 8

## వీధి దీపాల లైట్లు వెలిగించడంలో

# నిర్లక్ష్యం ఎందుకు?

- రెండు నెలల నుండి న్యూ ఫ్లాట్స్ కాలంలో వెలగని విద్యుత్తు వీధి దీపాలు
- మున్సిపల్ అధికారులకు తెలిసిన వీడని నిర్లక్ష్య ధోరణి
- కాంట్రాక్టర్ను మార్చాలంటున్న ప్రజలు
- అలంపూర్లో పలుచోట్ల మబ్బులోనే ప్రజలు
- విద్యుత్ లైట్ వేసే నాధుడు కరువు




**అలంపూర్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీలోని అలంపూర్ ప్రజలు చేసుకున్న పుణ్యమా పాపమా అనే ధోరణిలో ప్రజలు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు పాలకమండలి కమిటీ మరోవైపు అధికారులు ఉన్న అలంపూర్ మున్సిపాలిటీ సమస్యలపై దృష్టి సారించకపోవడం సిగ్గుచేటు అని ప్రజలు పాలకమండలి అధికారులపై మండిపడుతున్నారు. నెలలు గడుస్తున్న ఆలంపూర్ మున్సిపాలిటీలో రాత్రి అయ్యిందంటే విద్యుత్ స్తంభాలపై దీపాలు వెలగకుండా మబ్బు చీకటిలోనే పలు కాలనీ ప్రజలు అల్లాడుతున్నారు. వర్షాకాలంలో మబ్బులో బయటికి రావాలన్న పాములు తెలుగు భయపడి చిన్న పిల్లలతో సహా గృహాల నుండి బయటకు వచ్చే పరిస్థితి కనపడటం లేదు. ఆయా కాలనీలోని విద్యుత్ స్తంభాలపై వెలగని వీధి దీపాల గురించి పాలక మండలికి అధికారులకు అనేకసార్లు విన్నవించిన అధికారులు పాలకమండలి కమిటీ సభ్యులు ఎడ చెవి పెడచెవిన ప్రజల సమస్యలను వింటూ సమస్యలపై దరఖాస్తులు ఇచ్చిన వాటిని చెత్తకుండీలో పడవేస్తున్నారని ఆరోపణలు వారిపై దండిగా వినపడుతున్నాయి. మున్సిపాలిటీలో వెలగని వీధి దీపాల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాల్సిన పాలకమండలి సభ్యులు అధికారులు ఏ పాపాన పట్టించుకోకపోవడం అలంపూర్ ప్రజలు చేసుకున్న పాపమే అని ప్రజలు వారిపై మండిపడుతున్నారు. వీరి దీపాలను వేయాల్సిన సంబంధిత కాంట్రాక్టర్ విద్యుత్ దీపాలను వేయకుండా ఇష్టం వచ్చినప్పుడు మాత్రమే అరకొరగా వీధి దీపాలను వేస్తున్నారని ఆరోపణలు దండిగా వినబడుతున్నాయి. గత కొన్ని రోజుల నుండి కాంట్రాక్టర్ వీధి దీపాలు వేయకుండా చేతులు ఎత్తరని ఒకవైపు అధికారులు మరోవైపు ప్రజలు బహిరంగంగా చెప్పుకొస్తున్నారు. మున్సిపాలిటీలో 10 వార్డులలో ప్రజలకు వీధి దీపాలను స్తంభాలపై అధికారులు వేయించాల్సి ఉన్న వేయించలేకపోతూ తమకు జీతాలు వస్తే చాలు అనే దూరంలో ప్రజల సమస్యలను తుంగలో తొక్కిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో ఒకవైపు ప్రజలు రాత్రి సమయంలో అత్యవసర పరిస్థితులలో బయటకి రావలసి ఉండగా మరోవైపు అంధకారంలో ఉన్న ఆయా కాలనీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు మాత్రం ఇంటి పన్ను నీటి పన్ను అనేక పన్నుల రూపంలో ప్రజలతో డబ్బులను వేధించి వసూలు చేస్తున్నారు అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

- ***వీధి స్తంభాలకు విద్యుత్తు లైట్లు వేసే నాధుడు కరువు..,*** అలంపూర్ మున్సిపాలిటీలోని ఉన్న 10 వార్డులలో ఉన్న విద్యుత్ స్తంభాలకు వేదిక దీపాలను వేసే వారు కరువయ్యారని ఆయా కాలనీలలో చాలా చోట్ల వీధి దీపాలు వెలుగక కాలనీలలో ప్రజలు అంధకారంలో హడ లెత్తి పోతున్నారు. వీధి దీపాల సమస్యలపై

2లో

## జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే

# లక్ష్మారెడ్డికి సతీవియోగం

### - ఆవంచలో శ్వేత అంత్యక్రియలు - ప్రముఖుల కన్నీటి నివాళి



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డికి సతీవియోగం కలిగింది. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డికి చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయించినట్లు సమాచారం. అనారోగ్యం నుండి కోలుకుంటుందన్న తరుణంలోనే మృత్యువు వెంటాడింది. సోమవారం రాత్రి 10:30 గంటల సమయంలో తుది శ్వాస విడిచినట్టు తెలిసింది. డాక్టర్ లక్ష్మారెడ్డికి కొండంత అండగా ఉన్న శ్వేతారెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో ఆమె ఆరోగ్య విషయంలో లక్ష్మారెడ్డి ఎంతో శ్రద్ధ తీసుకున్నట్లు సమాచారం. చెన్నైలోని ఓ ప్రధాన ఆసుపత్రిలో విదేశీ వైద్యులచే చికిత్స చేయించారు. ఆపరేషన్ విజయవంతం అయింది.. ఇక కోలుకుంటుందన్న సమయంలోనే ఆమెను మృత్యువు వెంటాడటం ఆ కుటుంబానికి తీరని లోటు అని చెప్పాలి. ఆమె మరణ వార్త తెలియగానే మాజీ మంత్రి లక్ష్మారెడ్డి.. ఆమె కుటుంబ సభ్యులు.. పార్టీ కార్యకర్తలు శోకసంద్రంలో మునిగిపోయారు. తెలంగాణ మలిదశ ఉద్యమం మొదలుకొని అన్నివేళల ఆమె లక్ష్మారెడ్డికి వెన్నుదన్నుగా నిలిచారు. ప్రజలతో పార్టీ కార్యకర్తలతో మమేకమయ్యారు. ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరించే మహోన్నత వ్యక్తి ఇక లేరని తెలిసి కార్యకర్తలు విషాదంలో మునిగిపోయారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామంలో నిర్వహించారు. లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత భౌతిక కాయాన్ని సందర్శించి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీమంత్రి హరీశ్ రావు ఆమెఆత్మకు శాంతి



మిగతా 2లో

# మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి

### - మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

### - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రేవల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మండల పరిధిలోని 23 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కొనుగోలు చేసే కొత్త బస్సులలోను మహిళా సంఘాల పాత్రఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు ఉచితంగా ప్రయాణం చేసే ఆర్టిసి సంస్థకి ప్రతి నెల 60 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన పేర్కొన్నారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అందలేదని ఎవరెవరికి అయితే రుణమాఫీ కాలేదో వాళ్లు స్థానిక వ్యవసాయ అధికారులతో చర్చించి వివరాలను నమోదు చేయించాలని ప్రతి ఒక్కరికి రుణమాఫీ అవుతుందని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను గుర్తించి ప్రభుత్వం 16,500 ఆర్థిక సహాయం అందించాలని వారికి మొదటి ప్రయారిటీ కింద మంజూరు చేస్తామని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీదేవి ఆర్ ఐ శంకర్ ఉమ్మడి మండలం ఇంచార్జ్ సత్యశీలరెడ్డి, సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్ ,రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు, పార్టీ నాయకులు సురేష్ ,పెద్ద కురుమతి రెడ్డి ,గోవర్ధన్, నారాయణరెడ్డి, శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమలవాసుకి పిహెచ్‌డి పట్టా



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఐనోలు గ్రామం నల్లమల ప్రాంతం వ్యవసాయ కుటుంబానికి చెందిన దాసిరెడ్డి మహేందర్ రెడ్డి అగ్రికల్చర్ విభాగంలో పిహెచ్డి పట్టా అందుకున్నారని తెలిపారు. తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీ కోయంబత్తూర్ లో 44వ కన్వెన్షన్ లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం ఐనోలు గ్రామానికి చెందిన దాసిరెడ్డి మహేందర్ రెడ్డి ( నీరు మరియు నేల పరిరక్షణ) వ్యవసాయ విభాగంలో పిహెచ్డి పట్టాను అందుకున్నట్లు తెలిపారు. 2022లో థీసిస్ సబ్మిట్ చేసిన అతి చిన్న వయసుకుడిగా పిహెచ్డి పట్టా పొందడంతో యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ గీతాలక్ష్మి అభినందించినట్లు తెలిపారు. పిహెచ్డి సమయంలోనూ స్టైఫెండ్ నెలకు 31,000 అవార్డు అందుకుని తమ రీసెర్చ్ ప్రతిభ కనబరిచారని అన్నారు. పీహెచ్డీ పూర్తి చేసి ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీలో మరియు పాలెం అగ్రికల్చర్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేశారన్నారు. ప్రస్తుతం నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసర్చ్ మేనేజ్మెంట్ రాజేంద్రనగర్లో పనిచేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డిపార్ట్మెంట్లో వచ్చిన ఫలితాల్లో సెలెక్ట్ అయినట్లు తెలిపారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొని పీహెచ్డీ పూర్తిచేసిన మహేందర్‌రెడ్డిని గ్రామస్తులు, స్నేహితులు, బంధుమిత్రులు అభినందించారు. ఐనోలు గ్రామానికి చెందిన మొట్టమొదటి పీహెచ్డీ పట్టా పొందిన వ్యక్తిగా పేరు ప్రఖ్యతలు సంపాదించారని తెలిపారు.

## డాక్టర్ లక్ష్మారెడ్డికి సతీవియోగం

**(మొదటిపేజీ తరువాయి)**



చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధలో ఉన్న లక్ష్మారెడ్డికి ధైర్యం చెప్పి ఓదార్చారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, ప్రస్తుత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి శ్వేతారెడ్డి పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు. శ్వేతారెడ్డికి నివాళులర్పించిన వారిలో ఎంపి.డి.కె.అరుణ, పలువురు బిజెపి నాయకులు, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రామ్మెహన్ రెడ్డి, సురేందర్, జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, రాజేందర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, రజిని, ఇంతియాజ్, కోడుగల్ యాదయ్య , పిట్టల మురళి, జడ్చర్ల కు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో మంగళవారం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన ప్రసాద వితరణ దాత ఎన్.ఆనంద్ కుమార్ మాట్లాడుతూప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని మట్టి గణేష్ లను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శన అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో చిన్నారులు నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు కార్యక్రమాన్ని చూడడానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి తిలకించారు. ఐదు రోజులపాటు గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకుంటారని హనుమాన్ యూత్ సభ్యులు తెలిపారు.

## సిఐటియు విరాళాల సేకరణ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జడ్చర్లలో విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆకుల వెంకటేష్, తెలుగు సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో వరదలు వచ్చి చాలామంది నిరాశ్రయులయ్యారని, వారందరికీ తోడ్పాటుగా జడ్చర్ల మున్సిపల్ శానిటేషన్ విభాగం కార్మికుల ఆధ్వర్యంలో బాదేపల్లి పట్టణంలో విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు . కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ కమిటి నాయకులు మహేష్, నరసింహ, కేశవులు, కృష్ణ, విద్యాసాగర్ యాదయ్య, మహిళలు కార్మికులు, యాదమ్మ ఇందిరమ్మ, స్వరూప, అంజమ్మ, బురెడ్డిపల్లి లక్ష్మి, లక్ష్మమ్మ, బాలమ్మ,బెల్లం జయమ్మ పాల్గొన్నారు.

## తలకు గాయమై చిన్నారి మృతి...

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తలకు గాయమై చిన్నారి మృతి చెందిన ఘటన కల్వకుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మంగళవారం ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాలు పంజుగుల గ్రామానికి చెందిన తాటి కోళ్ల నాగేంద్ర తన కుమారుడు నాగరాజు వయసు 19 నెలలు గత నెల 24న తెల్లవారుజామున తను అద్దెకు ఉంటున్నటువంటి ఇంటి మెట్లపై నుండి కింద పడడంతో తలకు బలమైన గాయమైందన్నారు, వెంటనే హైదరాబాదులోని నీలోఫర్ ఆసుపత్రికలో చేర్పించగా చికిత్స పొందుతూ ఈనెల తొమ్మిదిన మృతి చెందినట్లు తెలిపారు, చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

## నిర్లక్ష్యం ఎందుకు?

**(మొదటిపేజీ తరువాయి)**

మున్సిపల్ అధికారులకు తెలిపిన సంబంధిత కాంట్రాక్టర్ స్తంభాలపై వీధి దీపాలు వేయాలని ఆ విషయమై కాంట్రాక్టర్ తో మాట్లాడి వేయిస్తామని అనే ధోరణిలో సమాధానం చెబుతున్నారు తప్ప క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమస్యను పరిష్కరించడంలో ఆలంపూర్ మున్సిపల్ అధికారులు పాలకమండలి కమిటీ సభ్యులు విఫలమయ్యారని చెప్పవచ్చు. ప్రతిరోజు రాత్రి అయిందంటే వీధి దీపాలు లేక మబ్బులో వెళ్లాల్సిన పరిస్థితి అలంపూర్ మున్సిపాలిటీలో నెలకొన్నది. ప్రధానంగా వికలాంగులు వృద్ధులు మహిళలు చిన్నపిల్లలు బయటకు రావాలన్న రాలేని పరిస్థితి నెలకొంటుందని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా అత్యవసర సమయంలో జూరాల భారీ నుండి హాస్పటల్కు, కిరాణా షాపులకు వెళ్లాలన్న వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాయని ఆలంపూర్ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల కు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు మాత్రం సమస్యను పరిష్కరించకుండా వ్యవహరిస్తున్నారని అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు.

- ***న్యూ ప్లాట్స్ లో రెండు నెలల నుండి అల్లాడుతున్న కాలనీవాసులు..***

అలంపూర్ మున్సిపాలిటీలోని న్యూ ప్లాట్స్ కాలేజీలో ఆ కాలనీ ప్రజలు దాదాపు రెండు నెలల నుండి విద్యుత్ స్తంభాలపై వీధి దీపాలు లేక అల్లాడుతున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులకు వార్డు కౌన్సిలర్ కు అనేకసార్లు విన్నవించుకున్న ఏ ఒక్క రోజు కూడా సమస్యను పరిష్కరించడంలో వారు ముందుకు రాలేదని ఆ కాలనీ ప్రజలు వారిపై మండిపడుతున్నారు. న్యూ ఫ్లాట్స్ కాలనీలో ఎక్కువగా కంపచెట్లు చెత్త చెదారం నిండుకపోయి ఉంటుందని విద్యుత్ స్తంభాలపై వీధి దీపాలు లేకపోవడంతో ఆ ప్రాంతంలో చాలా చోట్ల పాములు తేళ్లు వివిధ విషపురుగులు సంభవిస్తూ ఉంటాయని కాలనీ ప్రజలు తెలియజేస్తున్నారు. రెండు నెలల నుండి స్తంభాలపై వీధి దీపాలు వెలుగకపోవడంతో మున్సిపాలిటీలోని ఉన్న అధికారులు తమ విధులను ఎలా నిర్వర్తిస్తున్నారు అని చెప్పవచ్చు. విధులపై ఇంత నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం విషపురుగుల ద్వారా కాలనీ ప్రజలకు ఏదైనా సమస్య తలెత్తుతే దానికి ఎవరు బాధ్యులు అవుతారని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. న్యూ ప్లాట్స్ కాలనీలో ఆయా ప్రదేశాలలో సిసి రోడ్లు లేకపోవడంతో రోడ్లని ఉత్తమంగా ఉన్నాయని రోడ్లపై నడవాలంటే వెలుతురు అవసరమని రాత్రి సమయంలో గుంతల మయమైన రోడ్లపై నడవాలంటే చాలా ప్రమాదకరంగా ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్తు స్తంభాలపై వీధి దీపాలు వెలగకపోవడంతో మహిళలు వృద్ధులు, చిన్నారులు తమ కాలాకృత పనులను చేసుకోవడానికి బయటకు రావాలన్న ఇబ్బందులు పడుతూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారని కాలనీవాసులు అధికారుల దృష్టికి అనేకమార్లు తీసుకువెళ్లిన ఏ ఒక్కరోజు కూడా ఆలంపూర్ మున్సిపాలిటీ అధికారులు, కౌన్సిలర్లు ,రాత్రి సమయంలో కాలనీలలో పర్యటించిన సందర్భం కూడా లేదని కాలనీ ప్రజలు వారిపై మండిపడుతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు పాలకమండలి సభ్యులు వెంటనే చర్యలు తీసుకొని న్యూ క్లాస్ కాలనీతో పాటు అలంపూర్ మున్సిపాలిటీలోని అంధకారంలో ఉన్న విద్యుత్ స్తంభాల పైన వీధి దీపాలు వెంటనే వేయించాలని కోరుతున్నారు.

- ***సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం... మున్సిపల్ కమిషనర్ సరస్వతి...***

అలంపూర్ మున్సిపాలిటీలో ఆయా కాలనీలలో చాలాచోట్ల విద్యుత్ స్తంభాలపై వీధి దీపాలు లేవని తమ దృష్టికి వచ్చిందన్నారు. వీధి దీపాలు వేసే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అతనిపై చర్యలు తీసుకొని వీధి దీపాలను త్వరలోనే వేయిస్తాను.

## ఉల్లంపల్లిలో వైద్య శిబిరం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లంపల్లి గ్రామంలో వైద్య ఆ ంో గ్య శా ఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ఓ సుధాకర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఫీవర్ కు గురైన వారికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ హెల్త్ అసిస్టెంట్ మేషక్ ఏఎన్ఎంలు చంద్రకళ భాగ్యలక్ష్మి అంగన్వాడీ టీచర్ పుష్పలత ఆశా కార్యకర్త సూర్య కళ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిసెట్లో 13వ రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన పేదింటి విద్యార్థిని



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దిండి చింతపల్లి గ్రామానికి చెందిన పున్నమల్ల గీత అనే పేదింటి విద్యార్థిని అగ్రిసెట్ లో రాష్ట్రస్థాయి 13వ ర్యాంకు సాధించింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్రిసెట్ డిప్లమా ఇన్ అగ్రికల్చర్ లో మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో రాష్ట్ర రాష్ట్రస్థాయి 13వ ర్యాంకు ఎస్సీ కేటగిరీలో రెండవ ర్యాంకు సాధించి అందరి మన్ననలు పొంది ఆదర్శంగా నిలిచింది. పదవ తరగతి ఎస్సీ గురుకులం తెలకపల్లిలో ఇంటర్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ సంగుపేట్ జోగుపేట్ సంగారెడ్డి కళాశాలలో చదివి అగ్రిసెట్ లో ర్యాంకు సాధించింది.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే యస్. రాజేందర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి అనారోగ్యంతో సోమవారం కన్ను మూశారు. స్వగ్రామమైన నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో వారి నివాసనికి వెళ్లి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ , దేవరకద్ర, మక్తల్ మాజీ ఎమ్మెల్యే లతో కలిసి నారాయణపేట మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి ఆయన సతీమణి స్వాతి రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## వినాయక నిమర్జనం రోజు డీజేలు ఉపయోగిస్తే కఠిన చర్యలు

### - పోలీస్‌శాఖ సూచనలు తప్పకుండా పాటించాలి

### - జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** గ్రామాలలో ప్రతిష్టి ంచిన గణానాధులను నిమజ్జనోత్సవం చేసే రోజు నిర్వాహకులు పోలీసు శాఖ వారి సూచనలు తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉందని జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం ఈమెరకు బాలానగర్ మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన వినాయక మండపం నిర్వాహకులతో తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ తిరుపాజి తో కలిసి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యంగా ఆయా గ్రామాలకు చెందిన యువత మద్యం సేవించకూడదు అని, మందు తాగి నిమజ్జనానికి వెళ్లకూడదని స్పష్టం చేశారు. వాట్సాప్ గ్రూప్ లలో ఎలాంటి కాంప్లికేటెడ్ మెసేజ్లు పెట్టవద్దని, బాలానగర్ మండలంలో ఎలాంటి గొడవలు లేకుండా నిమర్జనం పండగలా చేయాలని ఈ సందర్భంగా సిఐ కోరారు. ఏవైనా కాంప్లికేటెడ్ ఏరియాలు ఉంటే ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు.

## జై గౌడ ఉద్యమ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షునిగా హరీష్ గౌడ్ ఏకగ్రీవ ఎంపిక



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన కాటమణి హరీష్ గౌడ్ ను జై గౌడ ఉద్యమం జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగ ఎన్నిక అయ్యారు.జైగౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావుగౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్ చేతుల మీదుగా మంగళవారం నాడు హైదరాబాదులో జరిగిన జై గౌడ ఉద్యమ సంఘ ఎన్నికల్లో ఆయన ప్రత్యేకంగా ఎన్నిక ధ్రువ పత్రాన్ని అందజేశారు. కొల్లాపూర్ కు చెందిన సోమ భాస్కర్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికయ్యారు.వీరికి నియామక పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ గౌడ కులాభివృద్ధికి, గౌడ కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. సమాజంలో సామాజిక సేవలకు నిత్యం తోడ్పడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు మాదు సత్యంగౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్,నాగర్ కర్నూల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సోమప్రగతి గౌడ్,నానిగౌడ్,గౌడ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విఘ్ను శ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ ,వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, ఎక్స్ ఎంపీపీ కిచ్చారెడ్డి,వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, గోపాల్పేట్ ఇంచార్జ్ సత్య శీలా రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్ సత్యం సాగర్, విభూతి నారాయణ, నక్క రాములు ,భాష నాయక్, లక్ష్మీ రవి యాదవ్, సత్యమ్మ శరవంద, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ ,షఫీ, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ తిరుపతయ్య చుక్క రాజు రఘు యాదవ్ శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రెడ్డికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి రూరల్, మేజర్న్యూస్:** వనపర్తి మండల పరిధిలోని చిమనగుంటపల్లి గ్రామ రైతు సమితి అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందాడు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గోపాల్ రెడ్డి పార్థీవ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, మాధవరెడ్డి, నాగవరం నరేష్, శ్రీనివాసపురం నరసింహ, చిట్యాల రాము, టిఆర్ఎస్ గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మట్టి గణనతులనే ప్రతిష్టించాలి : ఆంజనేయయూత్ సభ్యులు



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి భాద్యత అని శ్రీ రామాంజనేయ యూత్ సభ్యులు అన్నారు. వీపనగండ్ల బిసికాలనీలో ధాత బోయనాగార్జున వృత్తిరీత్య డ్రైవర్ అయిన పర్యావరణనానికి ఆటంకం కలుగని మట్టి వినయకున్ని ప్రతిష్టించి యువత మట్టి గణనాథులను ప్రతిష్టించాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పాలక ప్రభుత్వాలు హరితహారం కార్యక్రమాన్ని చేపట్టిన పర్యావరణన్ని దెబ్బతిసే రాసాయనాలు కలిగిన రంగురంగుల గణనాథుల ను గ్రామాలకు దూరంగా ఉండేలా చూసి రాబోవు రోజుల్లో మట్టి వినాయకులను తయారు చేసేల చూడాల్సిన భాద్యత మన అందరిపై ఉందన్నారు.

## ఆర్థిక సాయం అందించి ఔధర్యాన్ని చాటుకున్న పూర్వవిద్యార్థులు



**లింగాల, మేజర్ న్యూస్:** స్నేహితురాలి కుటుంబానికి ఆపద వస్తే పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులు అందించి ఔధర్యా న్ని చాటుతూ అందరికీ ఆదర్శ ప్రాయంగా నిలిచారని గెజిటెడ్ హెడ్మాస్టర్ బషీర్ అహ్మద్ అ న్నారు.చిన్నతనంలో తమతో కలిసి చదువుకున్న సంధ్యా రాణి భర్త నఫీస్ గుండెపోటు తో ఆకస్మికంగా మృతి చెందాడు.స్నేహితురాలి కుటుంబం ఆపదలో ఉండడంతో చలించిపోయిన 2008-2009 విద్యా సంవత్సర పు పదవ తరగతి మిత్రబృం దం ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.51,800 పోగు చేయడంతో పాటు 150 కిలోల సన్న బియ్యంను సేకరించి మంగళవారం లింగాల హై స్కూల్ లో జరిగిన కార్యక్రమం లో సంధ్యారాణి వారి ఇద్దరు పిల్లలకు అందించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎం బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన బాల్య స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలుస్తూ భవిష్యత్తు లోను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించడం అందరికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు సంఖ్య పెంచాలి

### - జ్వరం లక్షణాలతో వచ్చే వారికి రక్త నమూనాలు సేకరించాలి - కలెక్టర్ ఆదర్శ్ సురభి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ప్రతిగర్భిణిని గుర్తించి క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్ష నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు మంగళవారం గోపాలపేట మండలంలో కలెక్టర్ పర్యటించారు మొట్టమొదట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి రికార్డులు పరిశీలించారు ఈ డి డి, ఏ ఎన్ సి రిజిస్టర్లను పరిశీలించి మండలంలో మొత్తం గ్రామాలు జనాభా ప్రతినెల ఎంత మంది గర్భిణీలు ప్రసవాలు చేస్తారు వంటి వివరాలు రాబట్టారు మండలంలోని ప్రతి గర్భిణీ మొదట త్రైమాసికంలోనే గుర్తించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రైవేట్ ఆసుపత్రికి కాకుండా ప్రభుత్వాసుపత్రిలోనే సాధారణ ప్రసావాలు జరిపించే విధంగా చూడాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు మండల పరిధిలోని డెంగ్యూ చికెన్ గునియా మలేరియా వంటి సీజన్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు జ్వరం లక్షణాలతో వచ్చే రోగులకు రక్తానామాలను సేకరించి ఎలిజా పరీక్షల కు పంపించాలని తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన మహిళలతో మాట్లాడారు అనంతరం మండల కేంద్రంలోని పాత తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు మరమ్మతులు చేయించి స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థకు ఇస్తే బాగుంటుందన్నారు అనంతరం మండల పరిధిలోని ఏదుట్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పంట రుణమాఫీ కానీ రైతుల మ్యాపింగ్ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు అక్కడికి విచ్చేసిన రైతులతో మాట్లాడి రుణమాఫీ కాకపోవడానికి ఉన్న ఇబ్బందులను పరిశీలించారు రైతులు వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు చిన్నచిన్న పొరపాట్లు జరిగి రుణమాఫీ జరగని రైతుల వివరాలు సరి చేశాక డబ్బులు జమ అవుతాయని వ్యవసాయ శాఖ అధికారి గోవిందా నాయక్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు తాసిల్దార్ తిలక్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ తదితరులున్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులకి ఆ హక్కు ఉంది

### - సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్



**అచ్చంపేట. మేజర్న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం సింగారం శాఖ ఆధ్వర్యంలో సిపిఐ ఎం పార్టీ శాఖమహాసభల సందర్భంగా సింగారం గ్రామంలోశాఖ కార్యదర్శి కామ్రేడ్ కొండముని బక్కయ్య జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ హాజరై మాట్లాడారు కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరణ చేస్తూ ముస్లిం రాజుకు హిందువులకు జరిగిన పోరాటం అంటూ విమోచన దినం అని అంటున్నారు ఇది ముమ్మాటికి పచ్చి అబద్ధం అన వారు అన్నారు సిపిఐ ఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ సింగారం గ్రామ శాఖ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బాల్ లింగయ్య జరుపుల చంద్రు నాయక్, సీనియర్ నాయకులు చిన్న అంజనేయ శాఖ కార్యదర్శి బక్కయ్య సాటు బుచ్చయ్య నీలం వెంకటయ్య పెద్ద అంజనేయ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల్లో పోషక విలువలు మెండు : ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి



**లింగాల' మేజర్ న్యూస్:** చిరుధాన్యాలైన రాగులు కొర్రలు లో పోషక విలువలు మెండుగా ఉంటాయని అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూర్తాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం కొత్త కుంటపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవం ను ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు చిన్నారులు తీసుకోవలసిన పోషకాహారం గురించి వివరించే ప్రదర్శనల మేళ ఎంతో ఆకట్టుకుంది. అనంతరం జరిగిన పోషకాహారం ఆవశ్యకతపై జరిగిన అవగాహన సదస్సులో పోషకాహార ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత ఆరోగ్యాన్ని వ్యాధులను నిర్మూలించవచ్చునని సూచించారు. ఇంటి పరిసరాలలో పెరటి తోటలను పెంచాలని కోరారు. అత్యధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అన్నారు. రక్తహీనత గురికాకుండా పోషకాహార లోపాన్ని గురికాకుండా ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు : డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతత వాతావరణంలో చదువుకోవాలని, అప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని స్వరాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రామ్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు ఎక్కువగా ఆలోచించి ఆత్మ హత్యలు చేసుకోవడం సరైనది కాదని ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు, మానసిక దృఢత్వం పెంచుకోవడానికి యోగా చేయాలన్నారు, అనంతరం సైకియాట్రిస్ట్ డాక్టర్ అంబుజ మాట్లాడుతూ క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోరాదని జీవితంలో రాణించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని విద్యార్థులకు సూచించారు, ఎవరైనా స్ట్రెస్ ఫీల్ అవుతున్నట్లు గమనిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్14416 కాల్ చేసినచో అక్కడ ఉండే నిపుణులు సలహాలు సూచనలు ఇచ్చి పరిష్కారం చేస్తారన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్లు రవికుమార్ నాయక్, శివరామ్, భీమనాయక్, కృష్ణమోహన్, రాధిక, క్లస్టర్ స్టాఫ్ శ్రీనివాస్, సి హెచ్ ఓ, టియన్ జివో జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్, అధ్యాపకులు సదానంద్ గౌడ్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్వో



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని స్వరాజ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని వార్డులలో పర్యవేక్షించి రోగులతో, రోగి సహాయకులతో అందుతున్న సేవలు గురించి వివరాలు తెలుసుకున్నారు, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం అనస్తియా డాక్టర్లు లేకపోవడంతో శస్త్ర చికిత్సలకు ఇబ్బంది ఏర్పడుతుందని డిఎంహెచ్వో కు వివరించారు, నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని ఎవరైనా అనస్తియా డాక్టర్లు ఉంటే జాయిన్ చేసుకొని వారిని మీ దగ్గరికి పంపించేలా చూస్తానని హామీ ఇచ్చారు, ఆసుపత్రిలో పారిశుద్ధ్యం మెరుగుగా ఉందని ప్రశంసలు గుప్పించారు, ఆసుపత్రికి వచ్చే రోగులతో ఫ్రెండ్లీ గా ఉండాలని సూచించారు, నిరవధికంగా పడుతున్న వర్షాల కారణంగా విష జ్వరాలు, ఊపిరితిత్తుల సంబంధించిన రోగాలు, పాము కాటు కేసులు వచ్చే అవకాశం ఎక్కువ ఉన్నందున సకాలంలో స్పందించి నాణ్యమైన వైద్యం అందించేలా చూడాలన్నారు, వారితో పాటు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ భీమా నాయక్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ రవికుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాధిక, గైనకాలజిస్ట్ డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ వసంత, డాక్టర్ పాండురంగ, హెడ్ నర్స్ జాయ్ మేర్సీ, సునీత, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళా యూనివర్సిటీలో సీటు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు కోటి మహిళా యూనివర్సిటీ క్యాంపస్ లో పీజీ సీటు సాదించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. విద్యార్థిని నందిని కి కెమిస్ట్రీ విభాగంలో సీటు సాధించగా, బండి అనిత బాటనీ విభాగంలో పీజీ సీటు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. సీటు సాధించిన సందర్భంగా ఆయా డిపార్ట్మెంట్ల హెచ్ఓడీలను ఇతర సబ్జెక్టు లకు సంబంధించిన అధ్యాపకులు అభినందించారు. విద్యార్థులు నందిని, బండి అనితలకు పుష్పగుచ్చం అందజేసి విద్యార్థుల సమక్షంలో అధ్యాపకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయులు, కోదండ రాములు, ఉమాదేవి, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టు ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలి
### - పుర కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఓటర్ లిస్టు ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలని పుర కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బూత్ లెవెల్ ఆఫీసర్లతో (బి ఎల్ ఓ) సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ లిస్టులను వెరిఫికేషన్ చేసి వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని బి ఎల్ ఓ లకు సూచించారు, సమయం వృధా చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో బిఎల్ఓ సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు ఉన్నారు.

## కుల మతాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలు



**అమ్రాబాద్ మేజం న్యూస్:** మండలకేంద్రములో దండోరా కాలనీలో నిర్వహిస్తున్న గణనాథుని ఉత్సవ వేడుకల్లో అమ్రాబాద్ మండల కేంద్రానికి ముస్లిం వ్యక్తి ఎండి జమీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గణనాథునికీ ప్రతేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.కమిటీ సభ్యులు మైనార్టీ వ్యక్తిని ఘనంగా సన్మానించారు కులాలకు, మతాలకు అతీతంగా గణనాథుని పూజ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. అలాగె కులమతాలకు అవకాశాం లేకుండా మానవ సంబంధాలు శాశ్వతంగా చల్లగా ఉండాలని పూజలు నిర్వహించారు.ప్రతి ఒక్కరూ ఇలాగే ప్రతీ ఒక్క పండుగలో పాల్గొనాలని కమిటీ సభ్యులు సూచించారు. కమిటీ సభ్యులు తాడం మల్లేష్ చందు మహారాజ్ రాము సందీప్ ఈ ఉత్సవాలని నిర్వహిస్తున్నారు.

## మఖ్తల్ డిగ్రీ కళాశాలకు పలువురి విరాళం




**మక్తల్ మేజర్ న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మఖ్తల్ డిగ్రీ కళాశాలకు మౌలిక వసతుల కల్పించి, విద్యార్థులకు ఉపయోగపడే పనుల కోసం దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందిస్తున్నారు. మఖ్తల్ కు చెందిన తిమ్మన్న అడ్వకేట్ కళాశాలకు 21వేల రూపాయలతో 3,గ్రీన్ బోర్డ్స్,ప్రిన్సిపాల్ రూమ్ కు డోర్, 2 ఎక్స్ టెన్షన్ బాక్స్ లు 2,వాటర్ క్యాన్స్ ఇప్పించారు. మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మంతన్ గోడు పి మధుసూదన్ రెడ్డి ఇద్దరూ కలిసి 10 వేల రుపాయల విలువ గల 20 కుర్చీలు ఇప్పించారు. ఏ.బుచ్చిబాబు, ఏ. రాంమోహన్ లు కలిసి 8500 రుపాయల విలువ గల బీరువా అందించారు. మంతన్ గోడ్ పి.మధుసూదన్ రెడ్డి రెండు ఆఫీస్ టేబుల్స్,యం.వెంకటేష్ ఇరవై ట్యూబ్ లైట్స్, కతలప్ప ఏఎస్ఐ 4,500/- రుపాయల విలువ గల ఒక కంప్యూటర్ టేబుల్ ఇప్పించారు. కాట్రేవుపల్లి రాయలు గౌడు, బి రాజశేఖర్ రెడ్డి, కె సూర్యప్రకాష్ , మక్తల్ ఏబీవీపీ శాఖ తరపున అందరూ తలా ఒక సీలింగ్ ఫ్యాన్సు ఒక్కొక్కటి 2,500/- విలువ గల 6 సీలింగ్ ఫ్యాన్స్ ఇప్పించి డిగ్రీ కళాశాలకు అభివృద్ధి, విద్యాభివృద్ధి కొరకు సహకరించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ సిబ్బంది, ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. డిగ్రీ కళాశాల కోసం దాతలు మరింతగా సహకరించాలని కోరారు.

## ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలి
### - జి.వెంకట్రాంరెడ్డి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు



**నర్వ మేజర్న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం కు 6% నిధులు పెంచి రెగ్యులర్ స్కీముగా కొనసాగించాలని ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 అమలు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా నర్వ మెడికల్ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. యూనియన్ గౌరవ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ ఆశ యూనియన్ పి ఎస్ సి నాయకులు శివలింగమ్మ, మంజుల, అనిత, జయమ్మ, సుజాత,లక్ష్మీ, మణమ్మ, ఆశబి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య ఆలోచనలు నివారించాలి
### - జిల్లా సీజనల్ ప్రోగ్రాం అధికారి డా. అల్లే శ్రీనివాసులు



**లింగాల, మేజర్ న్యూస్:** ఆత్మహత్య ఆలోచనలు నివారించవచ్చునని కుటుంబ సభ్యులు, మిత్రులు ముందు గానే గుర్తించవచ్చునని, ఆత్మహత్యలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా సీజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ అల్లే శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం పురస్కరించుకొని లింగాలలోని బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు. మానసిక సమస్యలే ఆత్మహత్యకు ప్రేరణ కలిగిస్తాయని వీటిని ఆత్మవిశ్వాసంతో అధిగమించాలని సూచించారు. నేటి యువతలో ఓర్పు సహనం నశించి విపరీతమైన మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. తరుచూగా ఆత్మహత్యల గురించి మాట్లాడటం, నిరాశగా ఉండటం, ఇంటర్నెట్లో నిద్రమాత్రలు, పురుగుల మందులు సేకరించడం, ఇతరులకు భారంగా ఉన్నామని మాట్లాడటం, ఆతృత లేదా ఆందోళనగా ఉండటం, తీవ్ర మానసిక ఒత్తిడికి గురవడం లాంటివి ఎక్కువగా ఉంటాయని, ఇవి పసిగట్టి ఆత్మహత్యలు నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలను మంచి మిత్రుడు, కుటుంబ సభ్యులతో చెప్పుకోవాలని, దీంతో ఆత్మహత్య ఆలోచనలు రావన్నారు.ముఖ్యంగా చిన్నతనం నుంచి చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని ప్రణాళిక బద్ధంగా చదువుకుంటూ తమ జీవనశైలి మార్చుకోవడం వల్ల అనేక మార్పులు వస్తాయ న్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలస్వామి, లింగాల ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** సిఐటియు కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర ధర్నా నిర్వహించి, మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం జిల్లా ఉపాధ్యక్షులు జోషి మాట్లాడుతూ ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు ఆశా కార్యకర్తలు అరుణ వీరమ్మ మానెమ్మ విజయలక్ష్మి కవిత రాధిక పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో అక్రమంగా తరలిస్తున్న 7.20 క్వింటాళ్ల పిడిఎఫ్ రైస్ పట్టివేత



**దామరగిద్ద మేజర్న్యూస్:** దామరగిద్ద పోలీసు స్టేషన్ పరిధిలో ఎం. వెంకటేష్ అనే వ్యక్తి ఆటోలో వత్తు గుండ్ల నుండి కర్ణాటకకు పిడిఎస్ రైస్ ఆటోలో తీసుకెళ్తుంటే టాస్కోర్స్, దామరగిద్ద పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని విచారించగా వత్తుగుండ్ల గ్రామంలో పిడిఎఫ్ సేకరించి కర్ణాటకలో ఎక్కువ డబ్బులకు అమ్మడానికి తీసుకెళ్తున్న అని తెలుపగా డిటి ఆనందం గారి విచారణ అనంతరం అట్టి పీడీఎస్ రైసు 7.20 క్వింటాళ్ల అని అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తున్న ఎం. వెంకటేష్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రాజు తెలిపారు.

## రైతు ధర్నా జయప్రదం చేయండి



**కోస్గి మేజర్న్యూస్:** అర్హులైన రైతులకు పంట రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సెప్టంబర్ 13న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించబోయే ధర్నాలో రైతులు పెద్దయెత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ గోపాల్ రైతులను కోరారు. మంగళవారం కోస్గి మండలకేంద్రంలోని మార్కెట్ యార్డులో జరిగిన విలేఖరుల సమావేశంలో రైతు ధర్నా కరపత్రం ను విడుదలచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా రైతులందరికీ 2లక్షల రుణమాఫీ చేస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ కార్డు, ఇతర నిబంధనలపేరుతో రైతులకు రుణమాఫి చేయకుండా కాలయాపన చేయయడం సరైంది కాదన్నారు . వెంటనే రైతులందరికీ రుణమాఫి వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పంట పెట్టుబడికిచ్చే రైతుబంధు ఇవ్వకపోవడంతో రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడిపెట్టుకుని పంటల సాగు చేస్తున్నారని అన్నారు. రైతుభరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరకు 15వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారంగా ఎకరకు 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు అంజిలయ్య తదితరులున్నారు.

## మట్టి వినాయకుడికి పూజలు చేసిన ఆర్టీవో





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాల యంలో ఆర్టీవో అడ్వైజర్స్ ఆధ్వర్య ంలో మొట్ట మొదటిసారిగా మట్టి వినాయకుని ప్రతిష్టాపన చేసిన అడ్వైజర్స్ గత నాలుగు రోజుల నుంచి అయ్యప్ప స్వామి పూజారితో నిత్యపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం రవాణాశాఖ అధికారి మేఘగాంధీతో మట్టి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్టీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తే విఘ్నాలు తొలగించి జ్ఞానాన్ని ప్రసాదిస్తాడని అన్నారు. సుమారు 200 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని ప్రతిష్టించి నేటికీ ఐదు రోజులు కావస్తుంది. కాబట్టి వినాయక నిమజ్జనం నేడు మధ్యాహ్నం తరలిస్తామని ఆర్టీవో అడ్వైజర్స్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**వంగూరు మేజర్ న్యూస్ :** మండ లంలోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన బుడ్డ మహేష్ డ్రైవర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారంఉదయం తుది శ్వాస వదిలారు. అది తెలుసుకున్న డ్రైవర్ యూనియన్ మరియు గ్రామస్తులు కలిసి 92వేలు జమ చేసి మృతుని కుటుంబానికి అందజేశారు. దీంతోపాటు గెలవలంబ మాత యూత్ 5వేలు హనుమాన్ యూత్ 5వేలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అరటి సలేశ్వరం 10వేల రూపాయలను మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయంగా అందించారు.

## పూజలు అందుకుంటున్న గణనాథుడు



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో యువభారత్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథునికి 4.వ రోజు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు దీవించవయ్యా ఉంద్రాలయ్య గణపయ్య అంటూ భక్తి శ్రద్ధలతో భక్తులు స్వామి వారికి మృక్కులు తీర్చుకొని దర్శించుకున్నారు తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఈ కార్యక్రమంలో. రవీంద్ర ప్రసాద్ కురుమూర్తి హరీష్ అభిలాష్ శశాంత్ గణేష్ మహేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత ఎస్ఐ రాజు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతి లేకుండా అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే కాన్సూర్తి శివరులో స్థానిక పోలీసులు పక్క సమాచరంతో దాడులు నిర్వహించి ఇసుక ట్రాక్టర్ పట్టుకోవడం జరిగింది. అట్టి ట్రాక్టర్ నెంబర్ టీస్ 038 టి 0189, ట్రాలి నెం టి ఎస్ 038 టి %ా%384 డ్రైవర్ పేరు ఈడిగి రాములు %ా/ా% కృష్ణయ్య, క్యాతన్ పల్లి గ్రామనికి చెందినవాడు అట్టి ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ తరలించి ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని దామరగిద్ద ఎస్సై రాజు తెలిపారు.

## బాంబు డిస్పోసల్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు.మండల కేంద్రంలో బాంబు డిస్పోజల్ పోలీస్ బృందం, డాగ్స్ స్క్వార్డ్ పోలీసులు జిల్లా పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా గణేష్ మండపాల దగ్గర, ప్రార్థన మందిరాల వద్ద, ప్రధాన చౌరస్తాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఎక్కడైనా అనుమానాస్పదంగా లేదా రెండు మూడు రోజులు ఒకే చోట వాహనాలు నిలిపి ఉంచిన బ్యాగులు కనపడిన, ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించిన అలాంటి వాటి సమాచారము సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని యస్.పి తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శి మాకొద్దు జిల్లా కలెక్టర్ కు స్థానిక ఎంపిడిఓ కు పిర్యాదు చేసిన గ్రామస్తులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కొన్ని సంవత్సరా లుగా విధులు నిర్వహిస్తున్న పంచా యతీ కార్యదర్శి స్వామినాథ్ పై ఎన్నో ఆరోపణలు అక్రమాలు ఉన్నాయంటూ కున్ని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని కున్ని గ్రామ పంచాయతీ కార్యదర్శిగా నియమితులైన స్వామినాథ్ ను తక్షణమే పంచాయతీ కార్యదర్శిని గ్రామం నుండి బదిలీ చేసి ఆయన పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అందరూ మంగళవారం జిల్లా కలెక్టర్, మండల అధికారులు ఎంపీడీవో కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పెద్దలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రిందట కృష్ణ,మాగనూర్ ఉమ్మడి మండలలో సుమారు 18 సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శి గా విధుల నిర్వహిస్తూ అనేక అక్రమాలు, అవినీతికి పాల్పడారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో మండలంలోని తంగిడిగి గ్రామ పంచాయతీ కార్యదర్శి గా ఆయన పనిచేసి కనీసం గ్రామంలో డ్రైయినేజీ, రోడ్లు, మురుగు నీళ్ళు రోడ్లపై ప్రవహిస్తున్న వర్షాకాలం సీజన్ డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా తదితర రోగాలతో బారినపడుతూ పంచాయతీ సెక్రటరికి విన్నవించినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా, గ్రామస్తులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసి బంధువులు, మిత్రుల ,అధికారుల పేర్లు చెప్పి అనేక రకాలుగా అవినీతికి పాల్పడిన సంఘటనలు ఎన్నో జరిగాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. స్వామినాథుని కున్ని గ్రామపంచాయతీ సెక్రటరీగా నియమించోద్దని , ఆయనను వెంటనే తొలగించి ఆయన స్థానంలో మరెవరినైనా గ్రామ సెక్రెటరీగా నియమించి గ్రామ అభివృద్ధి చెయ్యాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో అధికారులు కమిటీ దోపిడీ

### - జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి నంబిరాజు



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింత కుంట మండలం లో ఉన్న ప్రసిద్ధి గాంచిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో కొన్ని ఏళ్లుగా ఆలయ కమిటీ %డ% ఎండోమెంట్ అధికారులు కుమ్మక్కై టెండర్ల ద్వారా ఎన్నో అక్రమాలు చేస్తున్నారు. ఇక్కడ దేవుడి ప్రసాదం పేరు మీద లడ్డు మరియు పులిహోర పై ఇష్టా రాజ్యంగా ఎటువంటి అనుమతులు లేకుండా ,సంస్థానాధీశులు శ్రీ రాం భూపాల్ అనుచరుల కోసం అడ్డమైన దారులను ప్రోత్సహించి ధరల్ని పెంచి భక్తులని మోసం చేస్తున్నారు. మన సమీపంలో ఉన్న పేరు గాంచిన మన్యం కొండ దేవస్థానం లో లడ్డు 100 గ్రాములు 10 పది రూపాయలు అమ్ముతుంటే మన కురుమూర్తి దేవస్థానం లో 15 పది హేను రూపాయలు అమ్ముతున్నారు. పులిహోర అంటే అన్నం లాంటిది.దాన్ని కూడా వ్యాపార లబ్ది కోసం టెండర్లు పాడి అధిక ధరలకు అమ్ముతున్నారు.పులిహోర పేరు మీద లక్షలు దొబ్బుకుంటున్నారు. లడ్డు కానీ పులిహోర కానీ దేవస్థానం మాత్రమే విక్రయిస్తే భక్తులకు నాణ్యత పవిత్రత లభిస్తాయి. ఇక్కడ ఓన్లీ టెండర్ల పేరు మీద మాత్రమే ఒక సంవత్సరానికి దాదాపు ఒక కోటి యాభై లక్షలు జమ అవుతున్న భక్తులకు ఇవ్వాల్సిన సౌకర్యాలు మాత్రం శూన్యం.ఇలా కొన్ని ఏళ్లుగా కొనసాగుతూ వస్తున్న పద్ధతులు మార్చాలి.కాబట్టి దేవాలయ ప్రసాదం భక్తులందరికీ దేవస్థానం వాళ్ళు మాత్రమే అందిస్తే చాలా బాగుంటుంది.పులిహోర ను కూడా ఇవ్వాలనుకుంటే అది కూడా దేవస్థానం ఆధ్వర్యం లో ఇస్తే బాగుంటుంది. ఇలా వ్యాపార బుద్ధి తో టెండర్ దారులకు అప్పగిస్తే భక్తుల తరపున భారతీయ జనతా పార్టీ. సీ సీ కుంట మండల శాఖ ఆధ్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని అదేవిధంగా కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి నంబిరాజు దేవరకద్ర బిజెపి కన్వీనర్ కురువ రమేష్. బిజెపి మండల అధ్యక్షులు దశరథ్. బిజెపి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ గౌడ్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకృష్ణ. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ జీ. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్ యాదవ్ బిజెపి మండల కోశాధికారి మనోహర్ బిజెపి మండల నాయకులు వికాస్ టైలర్ నరసింహులు బాలచందర్ తెలిపారు.

# నాటు సారాను అరి కడతాం

### - ఇతర జిల్లాలతో పోలిస్తే డ్రగ్స్ వినియోగం మహబూబ్ నగర్ జిల్లాలో తక్కువ

### - మీడియా సమావేశంలో ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎక్సైజ్ సిబ్బంది పనితీరు సంతృప్తిగా ఉందని, నాటుసారాను పూర్తిగా అరికట్టాలని డ్రగ్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి సిబ్బందికి సూచించినట్లు మీడియా సమావేశంలో తెలిపారు. మంగళ వారం ఆయన మహబూబ్ నగర్ లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాటు సారా,, కల్తీ కల్లు సేవించడం వల్ల అనారోగ్య పాలవుతున్న కుటుంబాలు ఈ జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్నారని, వాటిని పూర్తిగా కంట్రోల్ చేయడానికి ఎక్సైజ్ యంత్రాంగం అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాకుండా అడ్డుకోవడానికి కృష్ణ, నందిన్నె చెక్పోస్టులో నిఘా పెంచామని, ఇతర జిల్లాలతో పోలిస్తే మహబూబ్ నగర్ జిల్లాలో డ్రగ్స్ పూర్తిస్థాయిలో కంట్రోల్లో ఉన్నాయని ,నాటు సారా సైతం రెండు జిల్లాల్లో పూర్తిగా లేకుండా చేశారని, మిగతా రెండు జిల్లాల్లో ఈ రెండు మూడు నెలల్లో పూర్తిగా నాటు సారాను అరికట్టడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. నాటు సారా ను ,డ్రగ్స్ ను అరికట్టడానికి కొత్తగా జిల్లాలో పోలీసులతో కలిసి అనేక దాడులు నిర్వహించడానికి ప్రణాళికలను చేపట్టామని ఆయన తెలిపారు. హైదరాబాదులో దూల్పేట్లో గంజాయికి అడ్డాగా ఉన్నటువంటి ప్రాంతంలో గత నెల రోజులుగా దాడులు నిర్వహిస్తూ గంజాయిని పూర్తిగా అరికట్టామని చాలామందిని జైల్లో పంపించామని అన్నారు. ఉమ్మడి జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులు పూర్తిస్థాయిలో నిఘా పెంచి పని చేయాలని ఎక్సైజ్ శాఖకు మంచి పేరు తేవాలని ఆయన యంత్రంగానికి సూచించారు.నాటు సారా తయారీకి వినియోగిస్తున్నటువంటి బెల్లం ఆలం, కల్తీ కల్లుకు వినియోగిస్తున్నటువంటి అల్ప్రాజోలం పట్టుకోవాలని సూచించారు. ఈ మీడియా సమావేశంలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి , డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎస్ గాయత్రి , ఇతర అధికారులు హాజరయ్యారు.

# మక్తల్ నుంచి బాడీ బిల్డింగ్‌లో సత్తా చాటాలి - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ప్రతిభా వంతులకు కొదువ లేదని,రాబోయే రోజుల్లో బాడీ బిల్డింగ్ లో సైతం మక్తల్ నుంచి అనేకమంది అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. మండల కేంద్రంలోని సంగంబండ రోడ్ లో సయ్యద్ జిలానీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోల్డ్ జిమ్,ఫిట్ నెస్ సెంటర్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం జిమ్ లోని పలు ఎక్సర్సైజ్ సాధనాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికి దైనందిన జీవితంలో వ్యాయామం తప్పనిసరి అని ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందుతామని అన్నారు. మక్తల్ ప్రాంతం నుంచి బాడీ బిల్డింగ్ లో సైతం యువకులు ఆసక్తి చూపిస్తున్నారని , త్వరలోనే వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, జుబేర్ ,శంషుద్దీన్ ,అన్వర్ హుస్సేన్,శాలం, కావలి రాజేందర్, చెన్నయ్య గౌడ్, గోవర్ధన్, సయ్యద్ వసీం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్స్ పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలి

### - మండల ఎంపీఓ అబ్దుల్ సయ్యద్ ఖాన్ కు వినతి పత్రం



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రములోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మి చెట్టు కార్తీక్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వర్కర్లకు సంబంధించి వేతనాలు పెండింగ్ లో ఉన్నందువల్ల ఎంపీఓ అబ్దుల్ సయ్యద్ ఖాన్ కు వినతి పత్రం సమర్పించిన గ్రామపంచాయతీ వర్కర్లు గ్రామపంచాయతీలో దాదాపుగా 8 నెలల జీతాలు ఇవ్వాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ కు నెల నెల తరబడి పెండింగ్లో ఉన్న జీతాలు రాకుంటే ఏమి తిని బతకాలి ఎలా పని చేయాలి జిల్లా కలెక్టర్ స్పెషల్ నిధులు నుంచైనా వెంటనే జీతాలు చెల్లించాలి చెల్లించాలి ప్రతినెల నెల జీతాలు చెల్లించాలి.మల్టీపర్పస్ వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలి రెండు నెలల నుండి 8 నెలల వరకు పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని లేని ఎడల వర్షాకాలం సీజన్లో గ్రామపంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరిస్తున్నాము గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము పెరిగిన ధరలకు అనుకూలంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ నాగన్న,తిమ్మప్ప,శంకర్,సవరణ, బీసయ్య, శంకరమ్మ, రంగమ్మ, సుజాతమ్మ, అనతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
11 సెప్టెంబరు 2024

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్:** వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మంగళవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ హాల్లో కళ్యాణ లక్ష్మి చెక్కులను మహిళలకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి పెద్ద పీట వేసిందని రానున్న రోజుల్లో మహిళ సంఘాలన్నీ ఆర్థిక అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 49 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ప్రభుత్వం పాఠశాల వసతి గృహాల విద్యార్థులకు యూనిఫాం కుట్టించి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిలక్ రెడ్డి ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు నాగేష్ యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పీరు చంద్రశేఖర్ వెంకటయ్య శాంతయ్య శివ రవి నాయక్ బంగారయ్య శ్రీశైలం తెలుగు బాలయ్య శ్రీరాములు వెంకటరెడ్డి  అబ్దుల్లా వెంకటస్వామి కర్ణాకర్ గోవర్ధన్ రెడ్డి బీరుమల్లు ఎల్లయ్య శంకరయ్య వేమారెడ్డి చరణ్ తదితరులున్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి  హాజరై మండల పరిధిలోని 23 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఈ సభలో మాట్లాడుతూ మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సరించమని, తెలంగాణ రాష్టం లో ఉన్న కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీదేవి, ఆర్ఐశంకర్, ఉమ్మడి మండలం ఇంచార్జ్ సత్యశీలరెడ్డి, సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు,పార్టీ నాయకులు సురేష్, పెద్ద కురుమతి రెడ్డి, గోవర్ధన్ నారాయణరెడ్డి శేఖర్ రావు,మధుకర్త రెడ్డి, సుల్తాన్ అలీ. సుబ్బారెడ్డి, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని  1వ వార్డ్ కు చెందిన లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. నూతనంగా వివాహం జరిగిన ఇంటికి వారి వారి తల్లితండ్రులకు ప్రభుత్వం తరుపున భరోసా కల్పిస్తూ రూ.10116 నిరుపేద ఇంటికి అందించారు. 1 వ వార్డులో 5 మంది లబ్ది దారులకు పాలుగోన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు 1 వార్డ్ మాజీ కౌన్సిలర్ చుక రాజు  కాంగ్రెస్ నాయకులు, యువత పాల్గొన్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక  కృతజ్ఞతలు తెలిపారు.



## ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.  వనపర్తి పట్టణ సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు  బలేమోని కృష్ణయ్య,  ఉండేకోటి లక్ష్మయ్య , నందిమల్ల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎంతో ప్రమాద భరితంగా ఉన్న ఈదుల చెరువు గుంతలను  దాదాపుగా 20 రోజులు తన సొంత హిటాచి బాహుబలి బండిని పంపించి  సొంత డబ్బులతో డీజిల్ పోయించి దాదాపుగా 30 లక్షల రూపాయల విలువ చేసే పనులను  ఎమ్మెల్యే మత్స్యకారుల మీద ప్రేమతో మరమ్మతు పనులు చేయించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈరోజు ఈదుల చెరువు నిండి జలకళను సంతరించుకొని నిండుకుండలా తయారైందని, అందుకు కృతజ్ఞతగా మత్స్యకారులందరు ఎమ్మెల్యే ను ప్రేమతో ఘనంగా సన్మానించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో  సొసైటీ సభ్యులు బలేమోని నాగేంద్రం , సుప్పరి రమేష్,  దూల రాములు, శ్రీనివాసులు, రాములు , తదితర సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## నేడు పేటలో దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం లబ్దిదారుల ఎంపిక నమోదు క్యాంప్

### - జిల్లా సంక్షేమ అధికారిణి ఎం.జయ

**నారాయణపేట మేజర్ న్యూస్:** మహిళ, శిశు ,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ నారాయణపేట జిల్లా ఆద్వర్యంలో దివ్యాంగుల సహాయ ఉపకారణల కొరకు అలింకో వారిచే దివ్యాంగుల ఉపకరణాల లబ్దిదారుల ఎంపిక మరియు నమోదు శిబిరం నేడు నిర్వహించబడుతునట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ఎం.జయ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా కేంద్రంలో సిడిపిఓ ఆఫీసు నారాయణపేట (మినీస్టేడియం) ఉదయం 10 గంటల నుండి మరియు 5 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ ఎంపిక నమోదు కోసం శిబిరానికి అర్హులైన దివ్యాంగులు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (2) , సదరం సర్టిఫికెట్ , ఆదాయ ధ్రువీకరణ పత్రము / రేషన్ కార్డు , ఆధార్ కార్డు లతో తప్పక హాజరు కావాలని గత మూడు సంవత్సరాల లో దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా లబ్ది పొందిన దివ్యాంగులు అర్హులు కారని ఈ శిబిరం ద్వారా అర్హులైన దివ్యాంగులను గుర్తించడం మాత్రమే జరుగుతుందని గుర్తించిన అర్హులకు మరొక శిబిరం ద్వారా ముందుగా తెలియజేసి , సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు.

## ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలి

### - సిఐటియు యూనియన్ జిల్లా ఉపధ్యక్షులు పుంగనూరు ఆంజనేయులు



**మాగనూరు మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం కు 6% నిధులు పెంచి రెగ్యులర్ స్కీముగా కొనసాగించాలని ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 అమలు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ, పెన్షన్స్ సౌకర్యం  కల్పించాలని కోరుతూ అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా మాగనూరు మెడికల్ అధికారి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు పి. ఆంజనేయులు , మండల ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శాంతమ్మ, పారిజాత ,కృష్ణవేణి అనంతమ్మ, కృష్ణ మండల అధ్యక్షురాలు గౌరమ్మ, పద్మ, వెంకటమ్మ ,భీమమ్మ ,సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీకి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలాన్ని మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలోకి కలపాలని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి నారాయణపేట జిల్లా ఎస్పీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం నర్వ మండలం పోలీసు వ్యవస్థ మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలోకి ఉన్నది, నర్వ పోలీస్ స్టేషన్ మరికల్ సర్కిల్లోకి, కోర్టు వ్యవహారాలు మక్తల్ కోర్టు పరిధిలోకి ఉన్నాయి కాబట్టి  ప్రజలకు సౌకర్యం కొరకు ఉండే విధంగా నర్వ పోలీస్ స్టేషన్ మక్తల్ సర్కిల్ లో కలపాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నర్వమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, జిల్లా నాయకులు డి.కృష్ణ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి, మండలనాయకులు మాదిరెడ్డి రవిందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగన్నగారి వివేకవర్ధన్ రెడ్డి, నర్వగ్రామ మాజీఉపసర్పంచ్ ఎనుముల నరసింహారెడ్డి, శేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, పాల్గొన్నారు.

## కొండేరు గ్రామంలో పోషణ ఆహార కార్యక్రమం

**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని కొండేరు గ్రామంలో  మంగళవారం అన్నప్రాసన,అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోషణ మాసం యొక్క నేటి కిషోర బాలికలే-రేపటి ఆరోగ్య మహిళలు థీమ్ లో భాగంగా కిషోర బాలికలతో సమావేశం నిర్వహించి వారికి రక్త హీనత మొదలైన ఆరోగ్య సమస్యలు రాకుండా తీసుకోవలసిన పోషకాహారం మరియు వ్యక్తిగత పరిశుభ్రత,భద్రత కోసం తీసుకోవలసిన జాగ్రత్తల పై  అవగాహన కల్పించడం జరిగింది. అలాగే గర్భిణీ,బాలింతలు బలమైన పోషకాహారం,ఆకు కూరలు తీసుకోవడం వలన బిడ్డకు కలిగే ప్రయోజనాలను చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం సీడీపీఓ సుజాత  ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది..ప్రతి ఒక్క లబ్దిదారు కి ప్రభుత్వం అందించే పోషకాహారం అందేలా చూడాలని పోషణ యొక్క ప్రాముఖ్యత తెలిసేలా కృషి చేయాలని సీడీపీఓ  ఆదేశించారు సూపర్వైజర్ సంధ్య తక్కువ ఖర్చు తో అందుబాటులో ఉండే పోషకాహారం పైన అవగాహన కల్పించారు. గ్రామస్థులు,కిషోర్ బాలికలు,అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## కనిమెట్టలో  బైలేల్లిన బోనాలు



**మదనాపురం (కొత్తకోట ), మేజర్ న్యూస్ :** కొత్తకోట మండల కేంద్రంలో మంగళవారం కనిమెట్ట గ్రామస్తులు బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో మహిళలు డప్పు చప్పుళ్లతో బోనాలతో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మరికొందరు కోళ్లతో మొక్కుబడి చెల్లించారు. సాంప్రదాయాలకు అనుగుణంగా నడుస్తున్న బోనాల పండగలో అందరూ తండోపతండాలుగా ఆలయాలకు వచ్చి మొక్కుబడులతో భక్తిని చాటుకున్నారు. మహిళలు, చిన్నారులు ఆట పాటలతో పలు నృత్యాల ద్వారా అలరించారు. ఈ  కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాణి పరమేష్, వార్డు సభ్యులు సురేష్ యాదవ్, రాంచేంద్రి యాదవ్, శ్రీనివాసులు, రాజు, బాబు, వెంకట్రాములు, గ్రామస్తులు, యువకులు, మహిళలు, పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### - పురపాలక ప్రత్యేక అధికారి లక్ష్మప్ప



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని అన్ని వార్డులలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపాలిటీ సిబ్బం దికి ఆదేశించారు. మంగళవారం అమరచింతలోని ఒకటవ వార్డులో లక్ష్మప్ప పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో ప్రజలందరూ నిల్వ ఉంచిన నీటిని ఎప్పటికప్పుడు పారబోసి శుభ్రపరచుకోవాలని కోరారు. లేనిపక్షంలో నిల్వ నీటిలో లార్వ ఉత్పత్తి చెంది దోమలు పుట్టుకొస్తావని తెలిపారు. దాని ద్వారా ప్రజలు దోమల బారిన పడి అనారోగ్యాలకు గురవుతారని కాలనీవాసులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్పర్సన్ వి. మంగమ్మ, కమిషనర్ నూరుల్ నజీబ్, ఆరోగ్య, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర ఎన్ డి ఏ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం సాయంత్రం 6:30 గంటలకు అమరచింత మునిసిపాలిటీలోని మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర ముస్లింలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తెస్తూ దేశవ్యాప్తంగా ముస్లింల వ్యతిరేకత తీవ్రంగా ఉందని ముస్లిం మైనార్టీ యువత కమిటీ నాయకులు తౌఫిక్, షంషీర్ లు ఆందోళన చెందారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ముస్లింలందరూ మొబైల్ యాప్ ద్వారా కేంద్ర ప్రభుత్వం తీసుక వచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు కేంద్ర కమిటీ కి ఓటింగ్ ద్వారా వ్యతిరేకంగా పంపారు. ముస్లింలందరూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఫోన్ యాప్ ద్వారా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముర్షద్ మైనద్దీన్, ఏబి. నిస్సార్, దుబాయ్ మైనుద్దీన్, నజీర్, ముస్లిం యువకులు సర్దార్, సయ్యద్, పాషా, దస్తగిరి, ఇస్మాయిల్, అశ్వక్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం విడుదల




**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో జానయ్య చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య మాట్లాడుతూ సమాచార హక్కు భారతీయ పౌరుల ప్రాథమిక హక్కు అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి ఎలాంటి సమాచారనైన అడిగి తీసుకున్నే అధికారం ఈ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం ప్రజలు పొందే హక్కుందన్నారు. ఈ హక్కు రాజ్యాంగంచే కల్పించబడిందని ఈ హక్కు ను నిరాకరించి అధికారం ఏ ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖలకు గాని ప్రభుత్వ అధికారులకు గాని లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులలో , సామాన్య ప్రజలలో చట్టాల పరంగా, వారిని చైతన్యపరిచే విధంగా అవగాహన కల్పించి అవినీతిని అంతం చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశ్యంగా స్థాపించబడిందన్నారు. జిల్లా కేంద్రంలో ఈనెల 30న సోమవారం ఉదయం 10 గంటలకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే అవగాహన సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య, మండల ప్రధాన కార్యదర్శి జిందప్ప, పంతిగి వెంకటేష్, కొరిమని దేవప్ప పాల్గొన్నారు.

## వినాయక చవితి నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై .ఆర్. శేఖర్



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలు సంతోషంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎస్సై ఆర్. శేఖర్. తెలిపారు మంగళవారం చిన్న చింతకుంట మండల పరిధిలో గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన శాంతి సమావేశం ను ఎస్సై ఆర్ శేఖర్ నిర్వహించారు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శాంతియుతంగా సామరస్యంతో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిమజ్జనం జరిగేలా ఆర్గనైజర్లు ప్రజాప్రతినిధులు గ్రామాల పెద్దలు యువకులు అందరూ సహకరించాలని ఆయన తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడు తుందన్నారు అదేవిధంగా అన్ని చెరువులు కుంటలు నదులు నిండుకుండలా నిండి ఉన్నావి కాబట్టి నిమజ్జనం చేయు సందర్భం గా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలియజేయడ ´మైనది. నిమజ్జనానికి తొందరగా ప్రారంభించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పూర్తిచేయాలని ఎస్సై తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు గ్రామాల పెద్దలు నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలి

**- యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి**




**మక్తల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం యన్.హెచ్.యంకు 6% నిధులు పెంచి రెగ్యులర్ స్కీముగా కొనసాగించాలని ఆశాలను కార్మికులు గా గుర్తించి కనీస వేతనం 26,000 అమలు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలోని కర్నే మెడికల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్, ఆశ యూనియన్ పి.యస్.సి అధ్యక్షులు గోవిందమ్మ, ఇందిరమ్మ, యశోద, అనిత, అమీన బేగం, రసీద బేగం, సావిత్రమ్మ, సుజాత, వెంకటమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టుగా కొండారెడ్డిపల్లె

**- సబ్ స్టేషన్‌లో మొక్కలు నాటిన విద్యుత్ శాఖ సీఎండి ముషారఫ్ అలీ ఫరూఖి, కలెక్టర్ బాదావత్ సంతోష్**





**వంగూరు మేజర్ న్యూస్ :** కొండా రెడ్డి పల్లి గ్రామాన్ని పూర్తిగా సోలార్ విద్యుత్ గ్రామంగా తీర్చిదిద్దాలని టీజీఎస్ పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లెలో సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టు ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పాలి గృహ, వాణిజ్య విద్యుత్ అవసరాలతో పాటు రైతులకు ఉచితంగా సోలార్ పంప్ సెట్‌లు అందించాలనే ప్రణాళిక రూపొందించనున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, తెలిపారు. సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా, జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్, అధికారులతో కలిసి సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, కొండారెడ్డిపల్లెలో పైలట్ ప్రాజెక్టు చేపట్టేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికను గ్రామంలో అధికారులు గ్రామ ప్రజలతో చర్చించారు. అనంతరం ఆయన కొండారెడ్డిపల్లి గ్రామంలోని ప్రజలు రైతుల అభిప్రాయాలను ఆయన సేకరించారు. గ్రామస్తులు సౌర విద్యుత్ కు సంబంధించిన సందేహాలను విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ దృష్టికి తీసుకురాగా.. అధికారులు వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కొండా రెడ్డి పల్లి 33/11 కె.వి. సబ్ స్టేషన్‌లో నిర్వహించిన విద్యుత్ శాఖ సమీక్ష సమావేశం లో రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎండి ముషారఫ్ అలీ ఫారూఖి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను వినియోగించుకునే ప్రయత్నంలో భాగంగా, గ్రామాలుగా సోలార్ విద్యుత్ కు మార్చే ప్రయత్నం లో పైలెట్ ప్రాజెక్టు కింద రెండు గ్రామాలను ఎంపిక చేసినట్లు, మొదటిది ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామం, రెండవ గ్రామాన్ని ఖమ్మం జిల్లాలో గుర్తించామని తెలిపారు. దీని కొరకు గ్రామంలో వారం రోజుల పాటు సోలార్ విద్యుత్కు సంబంధించిన బృందాలు పర్యటిస్తాయని , రైతులను, గ్రామస్తులను, వ్యాపారస్తులను కలిసి వారి యొక్క అభిప్రాయాలను సేకరించనున్నట్లు, వారికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేయడం కోసం అధ్యయన బృందాలు గ్రామాల్లో పర్యటించి అవగాహన కలిగిస్తాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సోలార్ విద్యుదీకరణగా కొండారెడ్డి పల్లి గ్రామం మారనున్నదని అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కొండారెడ్డిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇల్లు, వ్యవసాయ పొలాలు, వాణిజ్య అవసరాల కోసం వినియోగించే విద్యుత్ సరఫరాను సోలార్ ద్వారా వినియోగించేల ప్రథమంగా కొండారెడ్డి పల్లెలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా భవిష్యత్తులో రైతులకు విద్యుత్ సమస్యలు ఎదురుకాకుండా చూడవచ్చని, నాణ్యమైన విద్యుత్తును పొందవచ్చని ఆయన అన్నారు. సోలార్ విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేయడంలో భాగంగా గ్రామంలో ప్రతి ఒక్కరికి ఈ అంశంపై పూర్తిస్థాయి లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

●అనంతరం విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ :కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించి వ్యాపారస్తులు లక్ష్మమ్మ తో మాట్లాడిన సిఎండి సోలార్ విద్యుత్ వినియోగించడం ద్వారా అనేక లాభాలు ఉన్నాయనీ తెలిపారు .రైతు లింగయ్య కు సోలార్ విద్యుత్ వల్ల కలిగే ఉపయోగాలు,మరియు ఇతర ఆదాయ మార్గాలను వివరించారు. గ్రామ మహిళ జ్యోతి మహిళా సంఘం సభ్యురాలు లచ్చమ్మ ను గృహ అవసరాలకు సరిపడా విద్యుత్ సూర్యుని ఎండ ద్వారా తయారు చేసుకోవచ్చని,మిగులు విద్యుత్ ను ప్రభుత్వానికి అమ్ముకోవచ్చని ఆమెకు వివరించారు. అనంతరం ఊరి బయట వ్యవసాయ పొలంలోని ట్రాన్స్ఫార్మర్ దగ్గరకు వెళ్లి పరిశీలించి దగ్గర లోని యువ రైతు కుమార్ ను పలకరించి లో వోల్టేజ్ సమస్యలు ఏమైనా ఉన్నాయా, కరెంటు నిరంతరాయంగా అందుబాటులో ఉన్నదా అని అడిగి తెలుసుకున్నారు.

●విద్యుత్ శాఖ %ా%. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామంలోని గృహ అవసరాలకు సంబంధించి 499 సర్వీస్ కనెక్షన్లు ఉన్నాయని, వాణిజ్య అవసరాలకు సంబంధించి 66 సర్వీస్ కనెక్షన్లు, పరిశ్రమలకు సంబంధించి 10 సర్వీస్ కనెక్షన్లు, వ్యవసాయ కనెక్షన్లు 867 ఉన్నాయని, విద్యుత్ దీపాలకు సంబంధించి ఏడు కనెక్షన్లు ఉన్నాయని, విద్యకు సంబంధించి రెండు కనెక్షన్లు ఉన్నాయని వీటన్నిటికీ కావాల్సిన ఓల్టేజ్. దానికి తగ్గ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. దసరా నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెడ్ కో మేనేజింగ్ డైరెక్టర్ అనిలా, సెర్ఫ్ డైరెక్టర్ కృష్ణ, డైరెక్టర్ రాములు, అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్, వివిధ శాఖల అధికారులు వంగూరు మాజీ జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాలి పటేల్ శ్రీనివాసరెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన సభ



**మక్తల్ మేజర్ న్యూస్ :** పి ఆర్ టి యు మండల అధ్యక్షులు మాలి పటేల్ శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి మాజీ మండలి శాసనసభ్యులు పూల రవీందర్ హాజరై పి ఆర్ టి యు టి ఎస్ శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారికి ఎలాంటి సదుపాయాలను లేని రోజుల నుండి పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల కొరకై ఆవిర్భవించి ఆనాటి నుండి నేటి వరకు ఒక్కొక్కటిగా సమస్యలను ఉపాధ్యాయ లోకానికి లాభాపేక్ష లేకుండా ఉపాధ్యాయ అభివృద్ధి సంఘ శ్రేయస్సుగా భావించి సంఘం నుండి సేవలను అందిస్తున్న ప్రతి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, జిల్లా- రాష్ట్ర బాధ్యులకు, ప్రత్యేకంగా కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. రెండు దశాబ్దాలుగా మండల శాఖకు అధ్యక్ష బాధ్యతను నిర్వర్తించి మండలంలోని ప్రతి ఉపాధ్యాయుని పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సంఘ బలోపేతానికి సంఘ నిర్మాణంలో పాలుపంచుకొని ఉద్యోగ విరమణ పొందుతున్న శ్రీనివాస్ రెడ్డి కి రాష్ట్ర శాఖ పక్షాన ప్రత్యేక హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్న అని అన్నారు. ఉద్యోగ జీవితంలో ఉద్యోగ విరమణ సర్వసాధారణమని భవిష్యత్తులో సంఘానికి వెన్నుదంటూ ఉంటూ సంఘానికి కావలసిన సలహాలు సూచనలను ఇవ్వాలని ఆయురారోగ్యాలను ఆ భగవంతుడు మీ కుటుంబానికి ప్రసాదించాలని మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ పూల రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి నర్సింహారెడ్డి యాదగిరి జనార్దన్ రెడ్డి గౌరవాధ్యక్షులు తిరుపతి లతోపాటు మక్తల్ మండల బాధ్యులు ఎల్లప్ప బాబు అబ్దుల్ రహీం, లతో పాటు ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి చంద్రశేఖర్ స్వామి,విదుర్ కుమార్, రాఘవరెడ్డి, రామ్ కిరణ్ వెంకటేష్ మారుతి వరుణ్ కుమార్ ఆర్కే.అశోక్, వెంకట్ రెడ్డి, అశోక్ వివేకానంద్, అనుమప్ప చారి, రాజన్న రాము నరేష్ రాజేష్ గురు రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రుణమాఫీ ప్రకటనపై హర్షం : అమరచింతలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**అమరచింత, మేజర్ న్యూస్:** చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో లలితా కళాతోరణం లో జరిగిన ఐఐ హెచ్ టి ప్రారంభోత్సవ సభలో ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం అమరచింత మండల కేంద్రంలో చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని యూనియన్ బ్యాంకు ముందర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వాకటి శ్రీహరి చిత్రపటానికి చేనేత కార్మికులు క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికుల రుణబకాయిలు 30 కోట్ల రూపాయలను తక్షణమే రుణమాఫీ చేస్తూ ప్రకటించడం పట్ల నేతన్నలలో సంతోషం కలిగించాయని చేనేత కర్మక సంఘం జిల్లా నాయకులు మహంకాల విష్ణు, దేవరకొండ మోహన్ లు హర్షం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేనేత కార్మికుల రుణమాఫీ చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని వారు విమర్శించారు. చేనేత కార్మికుల దుస్థితిని గుర్తించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతన్నల రుణ బకాయిలను మాఫీ చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మి కులు పారుపల్లి శ్రీనివాసులు, క్యామ కుమార్, మహంకాల సత్యనారాయణ, పారుపల్లి సత్తన్న, నామాల కృష్ణయ్య, జాల్గి వెంకటేష్, పోతు శ్రీధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పోసిరిగారి తిరుమలేష్, కమలాకర్ గౌడ్, అంజి గౌడ్, ప్రకాశం, శ్యాం కుమార్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ యొక్క 39వ వర్ధంతిని మంగళవారం అమరచింత మున్సిపాలిటీలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సంతోష్ నగర్ లో వీర వనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘం అధ్యక్షుడు చాకలి డ్రైవర్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సవరణ లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి, భుక్తి, వ్యక్తి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన మహా విప్లవ యోధురాలని కొనియాడారు. నిజాం నవాబుకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ యొక్క ఆశయాలను కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కోరి శ్రీనివాసులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

***వీరనారి, పోరాట రణభేరి చాకలి ఐలమ్మ***

***– ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ***

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగమై, దొరల గుండెల్లో సింహస్వప్నమై, నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ దొరలను గడీల నుంచి ఉరికించిన వీరవనిత, వీరనారి, పోరాట రణభేరి చాకలి ఐలమ్మ అని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణిచివేతల స్వభావం కల్గిన నిజాం నిరంకుశ రజాకార్ల మూకలపై అణగారిన వర్గాల మహిళగా ఆమె చేసిన యుద్ధం, దున్నే వాడిదే భూమి, పండించిన పంటపై హక్కు మాదే నంటూ నడిపిన పోరాటం, చూపిన ధైర్యసాహసాలు, ఉద్యమించిన తీరును, ప్రదర్శించిన ధీరత్వము అంతా చారిత్రాత్మకం అని ఆయన తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమిస్తామని అందరికీ న్యాయం చేకూర్చే సామాజిక తెలంగాణను నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ , ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుశరాముడు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**మదనాపురం (కొత్తకోట), మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ వీర వనిత అయిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా కొత్తకోట మండలం పాత కాలేజీ దగ్గర ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉద్యమమే ఊపిరిగా పేదల వెట్టి చాకిరికి విముక్తిని పారద్రోలి భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి పి జె బాబు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్.జే. బోయోజ్, మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు సాయిల్ యాదవ్, ప్రచార కార్యదర్శి పి మోహన్ రెడ్డి, నరేందర్ సాగర్, పెంటన్న యాదవ్, వెంకటేష్ ముదిరాజ్, జె కె ప్రసాద్, కృష్ణయ్య సాగర్, రజక సంఘం నాయకులు రాచాల బాలస్వామి, రాచాల వెంకటేష్, భవాని తిరుపతయ్య, భవాని చంద్రయ్య, ఆంజనేయులు, రాములమ్మ, లక్ష్మమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మదనాపురం, మేజర్న్యూస్:** మదనాపురం మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమి కోసం,భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకనిక చాకలి ఐలమ్మ, తెలంగాణ సయుధ పోరాట యోధురాలు, మహిళశక్తికి, బహుజన దిరత్వానికి ప్రతికగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతిని మదనాపురం మండలంలో ఆయా గ్రామాలు కొన్నూరు, తీర్మాలాయపల్లి, దుప్పల్లి, గోపాన్ పేట, అజ్జకోల్ గ్రామలలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మదనాపురం తహసీల్దార్ అబ్రహం లింకన్, మదనాపురం రజక సంఘం సభ్యులు చాకలి తిరుపతయ్య, సత్యనారాయణ, శేఖర్, పరుశురాం, మహేందర్, నాగేష్, నరేష్, శ్రీకాంత్, ప్రకాష్,మండల కాంగ్రెస్ నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,రామకృష్ణ, దేశి రాములు, పాల్గొన్నారు.

***తెలంగాణ అగ్నికణం చాకలి ఐలమ్మ***

***– మహానీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ , ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్***





















**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మహిళాలోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత తెలంగాణ అగ్నికణం చాకలి ఐలమ్మ అని మహానీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ , ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో మహానీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలోతెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, వనపర్తి జిల్లా ఎస్సీ/ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, ప్రజా గాయకుడు బాలెమియ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు తగవుల వెంకటస్వామి ,కళాకారుడు పానుగంటి యేసొఫ్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి , మాధవ చారి, ఆర్టీసీ నాయకులు రాములు పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్ :** తెలంగాణ సాయుధ పోరాటయోదు రాలు వీరనారి చాకలి ఐలమ్మ అని మండల రజక సంఘం నాయకులు చాకలి వెంకటన్న. చాకలి కృష్ణయ్య. చాకలి వెంకటేష్. చాకలి అశోక్ అన్నారు మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని మండల రజక సంఘం ఆధ్వర్యంలో వీరవనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనమందరం ముందుకు పయనించాలన్నారు ఈ కార్యక్రమంలో. మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మహిముద్. శేఖర్ ప్రతాప్ దామోదర్ రజక సంఘం నాయకులు శాంతన్న. ప్రశాంత్ శివ లింగేష్ నరేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతిని రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారము నాడు అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మరియు మాజీ ఎంపీపీ రామనాథం, కౌన్సిలర్ తగురం శ్రీను, కౌన్సిలర్ గౌరీ శంకర్, ఆకుల వెంకటేష్, శ్రీమతి సుంకర నిర్మల బాలరాజు, కోఆప్షన్ సభ్యులు వైస్ శ్రీనివాసులు, ఖాదర్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీను కపిలవాయి శేఖర్, తిరుపతయ్య గౌడ్, మహబూబ్ అలీ, రజక సేవా సంఘం సభ్యులు, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రజక సంఘం నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చారకొండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పగడాల యాదయ్య, పగడాల శంకర్, పగడాల పాపయ్య, పగడాల సురేష్ బాబు, పగడాల జగదీష్ ,పగడాల లెనిన్, కీసరి వెంకటయ్య, వివిధ పార్టీ నాయకులు జెసిపి వెంకటయ్య గౌడ్ ,చింతపల్లి అశోక్ గౌడ్ ,కందికంటి శ్రీనయ్య గౌడ్, కేశమౌని శ్రీను గౌడ్, గుండె జాన పందు గౌడ్, ముదిగొండ ఇదమయ్య, టైగర్ సత్యం గౌడ్, తంగేళ్లే శ్రీను గౌడ్ తదితరులు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

***మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ***

***– జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజీమ్ అలీ అప్సర్***

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ చూపుతూ ఆనాటి దేశ్ ముఖులు, రజాకార్ల గుండెల్లో భయం పుట్టించిందని, మహిళలకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజీమ్ అలీ అప్సర్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రజక సంఘం నాయకులు, అధికారులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళుల్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు శాలేశ్వర్, మల్లేష్, బాలస్వామి, బంగారయ్య, కార్యాలయ పర్యవేక్షకులు కార్యాలయ సిబ్బంది సురేష్, శివప్రసాద్, లక్ష్మయ్య, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

***మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ***

***–జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజీమ్ అలీ అప్సర్***

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ చూపుతూ ఆనాటి దేశ్ ముఖులు, రజాకార్ల గుండెల్లో భయం పుట్టించిందని, మహిళలకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజీమ్ అలీ అప్సర్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రజక సంఘం నాయకులు, అధికారులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళుల్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు శాలేశ్వర్, మల్లేష్, బాలస్వామి, బంగారయ్య, కార్యాలయ పర్యవేక్షకులు కార్యాలయ సిబ్బంది సురేష్, శివప్రసాద్, లక్ష్మయ్య, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో తెలంగాణ ఇందిరా గాంధీ చౌరస్తా దగ్గర ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఐలమ్మ చేసిన తేకాలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీర వనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని, తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములతో పోరాడిన మహిళ చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూరిటి చంద్రశేఖర్. చాకలి బుచ్చన్న. బెలగొంది వీరన్న.నారాయణ, వెంకటేష్, పేరి రామకృష్ణారెడ్డి, దండు రాములు, విజయ్, చిన్న బాలు, రవిగౌడ్, కొండన్న, రామకృష్ణ, తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వవర్ధంతి

**రజకుల సమస్యల పరిష్కారాన్ని ఎల్లవేళలా కృషి చేస్తా**

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**






















**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని రజకుల సమస్యల పరిష్కారాన్ని తాను ఎల్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే మొదటగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వనపర్తి బస్టాండ్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటయ్య, ఖిల్లా ఘనపురం సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, రజక సంఘం సభ్యులు జీజే శ్రీనివాసులు, సత్యాశీల రెడ్డి, పట్టణ ప్రముఖ వైద్యులు పగడాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ నక్క రాములు, భాష నాయక్, సత్యం సాగర్, విభూది నారాయణ, శరవంద, శ్యాం కుమార్, వినోద్ గౌడ్ ,కూరగాయల రవి, షఫీ ,చుక్క రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఐలమ్మ ఆశయాలు కొనసాగించాలి**

**జాతీయ దోబి జాతీయ కన్వీనర్ శ్రీనివాసులు**

**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరాణారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని నేషనల్ జాతీయ దోబీ జాతీయ కన్వీనర్ శ్రీనివాసులు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో మంగళవారం మహబూబ్నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ గ్రామంలో తెలంగాణ వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నీవాల్లర్పించారు. మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే శివన్న,పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు టి. కృష్ణ ముదిరాజ్ మహబూబ్నగర్ పట్టణ అధ్యక్షులు ఎస్ నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు జంగయ్య, లక్ష్మయ్య, నర్సింహులు, బోలా యాదయ్య, మహిళా కమిటీ అధ్యక్షురాలు గోవిందమ్మ, అనిత, శ్రీలత పాల్గొన్నారు.

**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామంలో మంగళవారం రోజు గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ రజక సంఘం అధ్యక్షుడు చిట్టి రాజుల మల్లేష్, మాట్లాడుతూ తెలంగాణ సయుధాపోరాటంలో పాల్గొన్న విరానారి, దొరల గాడిలా పాలనకు ఎదురు నిల్చున్న ధీరవనీత, ఆమె ఆశయాల కోసం మనం పాటుపడాలి అని చెప్పారు.అనంతరం గ్రామంలో ఉన్న ఐలమ్మ విగ్రహనికి పూలమాలలు వేసి నివార్లు హార్పించారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం నాయకులు, బొందయ్యా,నిరంజన్, రాముడు, రామకృష్ణ, శేఖర్, చంద్రం, మల్లయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు నాగం ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి,శ్రీశైలం, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

**బుస్వాములకు ఎదురోడ్డి పోరాడిన విరనారిమణి చాకలిఐలమ్మ**

**రజకసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మునిగొండ గోపి..**

**వీపనగండ్ల. మేజర్ న్యూస్:**భూస్వాముల పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం నడిపి పేదలకు అండగా నిలిచిన ఉద్యమ నాయకురాలు చాకలిఐలమ్మ అని రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మునిగొండ గోపి. సిపిఎమ్ మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి అన్నారు. సిపిఎమ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వీపనగండ్ల లో చాకలిఐలమ్మ వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఐలమ్మ కులవృత్తిలో రాణిస్తూనే బస్వామ్యావధులకు వ్యతిరేకంగా ఎర్రజెండా అండతో దాదాపు 10లక్షల ఎకరాలను పేదలకు భూ పంపిణి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు ఎత్తంకృష్ణయ్య. ఎస్. రవీందర్ రెడ్డి. ఎత్తం బాలస్వామి. సంగెం వెంకటయ్య.ఆశన్న. మురళి. సిఎచ్ వెంకటయ్య. సర్వారెడ్డి. బాలపిర్. జానకిరాం. నక్కఆంజనేయులు. రాములు తదితరులు పాల్గొన్నారు.

**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలో మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అయన మొదటగా తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో ఉన్న వినాయక మండపాలను సందర్శించి గణపతి స్వామి ని దర్శించుకొని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చౌరస్తాలో హరీష్ అనే యువకుడు ఏర్పాటు చేసుకున్న టీ స్టాల్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వీరనారి ఐలమ్మ మహిళకు స్ఫూర్తి కావాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) నేతలు ఆకాంక్షించారు. వనపర్తి ఆఫీసులో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఐలమ్మకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా భారతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పి కళావతమ్మ, వనపర్తి పట్టణ కమిటీ కన్వీనర్ జయమ్మ, కో- కన్వీనర్లు శిరీష, భూమిక, సునీత, జయశ్రీ మాట్లాడారు. చదువు రాకపోయినా, కష్టాలు ఎదురైనా పరిస్థితులకు ఎదురొడ్డి ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ విముక్తికై పోరాడారన్నారు. మహిళలు, బాలికలపై సామూహిక అత్యాచారాలు, హత్యలు, హత్యాచారాలు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయని చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్పన ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు,దేశ్ముఖ్లు,రజాకార్లను గడగడ లాడించిన శ్రమ దోపిడి నుంచి పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత తెలంగాణ తెగువ,పౌరుష, ధైర్యానికి బహుజన మహిళా శక్తికి చైతన్యానికి స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నవాబుపేట్ మండల పరిధిలోని పోమాల గ్రామంలో రజక సంఘం అధ్యక్షుడు చాకలి లింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఐలమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతంగ పోరాట తీరును గురించి గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో కొందుటి నరేష్ మందుల యాదయ్య,ప్రేమ్ చంద్ కరెంట్ వెంకట్ రజక సంఘం ఉపాధ్యక్షుడు అంతయ్య జనరల్ సెక్రెటరీ జంగయ్య పిడుగు శివ చాకలి యాదయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి ఉత్సవాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ, సిపిఐ అనుబంధ సంఘాల జిల్లా నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, వనపర్తి పట్టణ కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు జె రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తం మహేష్, చందు తదితరులు మాట్లాడారు. సిపిఐ, సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు కళావతమ్మ, శ్రీరాము, గోపాలకృష్ణ, మహేష్ ఎర్ర కురుమయ్య, జయమ్మ, శిరీష, ప్రవళిక, అనిత, రాంబాబు, స్వామి, మోహన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్న్యూస్:**బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వీరవనిత ఐలమ్మ అని తెలంగాణ రాష్ట్ర అవశ్యకత గుర్తెరిగి తెగువ చూపి ప్రజలను చైతన్యం చేసి ఉద్యమం నిర్మించిన వనిత ఐలమ్మ అని అన్నారు . కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, గంధం పరంజ్యోతి, గంధం విజయ్, దేవర్ల నరసింహా, నాగేంద్రం, ఇన్వర్టర్ పాషా, చిట్యాల రాము, అనిల్, నయ్యూమ్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని రజక సంఘం, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ, చాకలి ఐలమ్మ విగ్రహ కమిటీ, సిపిఎం ఆధ్వర్యంలో 39వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయం ఎదుట, పాలమూరు చౌరస్తాలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు, చాకలి ఐలమ్మ విగ్రహ కమిటీ అధ్యక్షులు మొగిలి దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం, బృంగి ఆనంద్ కుమార్, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు మేకల రాజేందర్, సిపిఎం జిల్లా నాయకులు ఆంజనేయులు, ఏపీ మల్లయ్య హాజరై మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పెత్తందారులను ఎదిరించి పోరాటం చేసిన మహిళగా చరిత్రపుటల్లో నిలిచిందన్నారు, ఆమె జీవిత చరిత్ర భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉందన్నారు, ఈ కార్యక్రమంల మున్సిపల్ వైస్ చైర్మన్ షహీద్, సదానందం గౌడ్, బోడ నరసింహ, రజక సంఘం అధ్యక్షులు మత్తమల్ల వెంకటయ్య, రవి గౌడ్, శ్రీనివాసులు, అంజయ్య, వెంకటేష్ , లక్ష్మీనరసింహ, జంగయ్య, నాగరాజు కరుణాకర్, తదితరులు ఉన్నారు.

**బహుజన కులాలకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ**

**- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ వీరవనిత బహుజన కులాలకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ అని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పేర్కొన్నారు . మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ స్ఫూర్తితో అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటాలను ముందుకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సతీష్ యాదవ్ తో పాటు కొత్త గొల్ల శంకర్, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య గంధం సుమన్, బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఔట్సోర్సింగ్ క్రింద ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎలిజబెత్ రాణి ప్రకటనలో తెలిపారు. టీజీటీ సైన్స్ టీజీటీ ఇంగ్లీష్, పి.జి. టి.ఫిజికల్ సైన్స్, పి.జి.టి.సోషల్ పోస్టులకు డిగ్రీ బీఎడ్ 50% మార్కుల కన్నా ఎక్కువ ఉన్నవారు ఈనెల 13 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇట్టి దరఖాస్తుల పరిశీలనకు ఉమ్మడి జిల్లా అధికారులైన ఆర్ఎల్సి అకాడమిక్ కోఆర్డినేటర్స్ సబ్జెక్ట్స్ ఎక్స్పర్ట్ ఆధ్వర్యంలో మౌఖిక పరీక్షలు డెమోలునిర్వహించేనియమించబడతాయని ఎలిజబెత్రాణి తెలిపారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### - పీహెచ్ సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారిణి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్ సిని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి సందర్శించి రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ జిల్లా ప్రోగ్రామ్ అధికారిని డాక్టర్ రాధిక కల్వకుర్తి డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ భీమా నాయక్ పీహెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ శృతి సిహెచ్ ఓలు సుధాకర్ శ్రీనివాస్ ఆప్తాల్మిక్ అధికారి వెంకటేష్ సూపర్వైజర్ ప్రమోద్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ గ్రామ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తా : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్న్యూస్:** చిట్యాల గ్రామంలో గత ప్రభుత్వంలో స్కూలుకు మంజూరైన భవనాలు కట్టలేదు.అని గ్రామంలోని కొత్త కాలనీలో వాటర్, కరెంటు సమస్య.వీటితో పాటు కర్ని చిట్యాల మధ్య గండిపడిన కాలువను. అదేవిధంగా పాఠశాల భవనాలతో పాటు తక్షణమే టాయిలెట్స్ నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు మీ సమస్యలన్నింటినీ అధికారులతో మాట్లాడి తీరుస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామలింగప్ప, అశోక్ కుమార్, మారుతి, మన్యం,మెకానిక్ బాబు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్డును పరరశీలించిన రాజెంద్రప్రసాద్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో నిర్మాణం పూర్తికాని నాగసానిపల్లె రోడ్డు వర్షాలకు దెబ్బతిన్నదని ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు, ఎల్ ఐసీ రాజు పొలము క్రింద ఉన్న బ్రిడ్జి మట్టి కొట్టుకుపోయి కోతలకు గురయి బ్రిడ్జి క్రింద వేసిన పైపులు తేలిపోయి ప్రజల రాక పోకలకు ఇబ్బందిగా మారింది. బ్రిడ్జి క్రింది పైపులు జాయింట్ చేయకుండ దూర దూరంగా వేయడం వలననే మట్టికొట్టుకొని పొయ్యాయని పనులు కూడ నాణ్యతతో చేయలేదని డీసీసి ప్రసిడెంట్, శ్రీరంగాపురం మాజి జడ్పిటీసి రాజెంద్రప్రసాద్ పరిశీలించి తెలిపారు. ఈ పరిస్తితినీ గౌరవ కలెక్టర్ దృష్టికి తీసుకెల్లి మరమత్తులు చేయిస్తామని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు విష్ణు, రామ్ చందర్,గోవిందు, రామరాజు,పి. శ్రీనివాసులు, బహుజన. రమేష్, మహేష్ గౌడ్, మాజి వార్డు మెంబర్ అంజి, రైతులు పాల్గొన్నారు.

# బూరెడ్డిపల్లి భూఅక్రమాల నిగ్గు తేల్చండి

### - జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి లేఖ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండలంలోని బూరెడ్డిపల్లి భూముల్లో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. ఆ ప్రాంతంలోని రెండు సర్వే నెంబర్లలో వందల కోట్ల విలువైన 106 ఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా వాటిని అక్రమ మార్గాల్లో దక్కించుకోవడానికి కొంతమంది చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈమేరకు మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి లేఖ రాసారు. బూరెడ్డిపల్లిలోని సర్వే నెంబర్ 102లో ఉన్న 61.18 ఎకరాలు, సర్వే నెంబర్ 117లో ఉన్న 45.02 ఎకరాల భూములను కొందరు ప్రైవేటు వ్యక్తులు ఇప్పటికే కొంత మేరకు అన్యాక్రాంతం చేసారని, అసలు సర్వే నెంబర్లకు బై నెంబర్లు వేసి ప్రభుత్వ భూములను కూడా రిజిష్టర్ చేసుకున్నారని తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ భూములను ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్న పేదలను దళారీలు బెదిరిస్తున్నారని, ఆ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కూడా తనకు తెలిసిందన్నారు. ఈ భూముల్లో జరుగుతున్న అక్రమాలపై పత్రికల్లో కూడా కథనాలు వస్తున్నాయన్నారు. మార్కెట్లో ఎకరా సుమారు రూ.6 కోట్లకు పైగా పలుకుతున్న ఈ ప్రభుత్వ భూముల విలువ రూ.600 కోట్లకు పైగా ఉంటుందని, ఈ భూములను వివిధ మార్గాల్లో కాజేయడానికి కొందరు ప్రైవేటు వ్యక్తులు, కొందరు నేతల బినామీలు ప్రయత్నిస్తున్నారని ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను తన లేఖలో కోరారు. కాగా జడ్చర్లలోని సర్వే నెంబర్ 149 లో ఉన్న 7.33 ఎకరాల భూముల్లో జరిగిన అక్రమాలపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఆ సర్వే నెంబర్ లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని మరొక లేఖను కూడా అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు ఇచ్చారు. సర్వే నెంబర్ 149 లో జరిగిన భూ అక్రమాలకు సంబంధించిన అధికారిక పత్రాలను కూడా కలెక్టర్ కు అందజేశారు. సాధ్యమైనంత త్వరగా ఈ భూ అక్రమాలపై విచారణ చేపట్టి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఉన్న విలువైన ప్రభుత్వ భూముల్లో అది ప్రభుత్వ భూమి అని తెలిపే బోర్డులను పాతాలని, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములకు ఫెన్సింగ్ వేయించడానికి కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వానికి చెందిన భూములను కబ్జా చేసిన వారు ఎంతటివారైనా వదిలేది లేదని స్పష్టం చేసారు.

# రాహుల్ అమెరికా పర్యటనకు అనూహ్యస్పందన

### - టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కోర్ కమిటీ సభ్యులు, మక్తల్ నియోజకవర్గ యువనేత పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** మూడు రోజుల పర్యటనలో భాగంగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికాలో నిర్వహించిన పర్యటన విజయవంతమైందని టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కోర్ కమిటీ సభ్యులు, మక్తల్ నియోజకవర్గం యువనేత పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి అమెరికలోని డల్లాస్ నుంచి మేజర్ న్యూస్ తో ఫోన్లో మాట్లాడారు. రాహుల్ పర్యటనకు అమెరికాలోని ప్రవాస భారతీయుల విశేష స్పందన వచ్చిందని చెప్పారు. పర్యటనలో భాగంగా వరుసగా వివిధ సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారని, ఆ క్రమంలో ప్రఖ్యాత జార్జ్ టౌన్ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులతో కూడా రాహుల్ గాంధీ సమావేశమయ్యారని తెలిపారు. రాహుల్ కు ఎంతో ఆదరణ లభించిందని , ప్రవాస భారతీయులు అంచనాల కంటే అధికంగా హాజరయ్యారని పేర్కొన్నారు. రాహుల్ అమెరికా పర్యటనలో తెలంగాణ ప్రవాసీయులకు అధిక ప్రాధాన్యత దక్కిందని, అమెరికాలో తెలుగు ప్రవాసీయులు పెద్ద సంఖ్యలో నివసించే డల్లాస్‌లోని రాహుల్ పర్యటన, సమావేశాలకు, నిర్వాహకులుగా విజయవంతం చేసినట్లు తెలిపారు. తమ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలోని హైదరాబాద్, కర్ణాటక లోని బెంగళురులతో పాటు మహారాష్ట్రలోని పుణె, ముంబయి, హర్యానలోని గురుగ్రామ్ సాంకేతిక నగరాల అభివృద్ధి దృష్ట్యా విభిన్న వర్గాల నుండి వ్యక్తమవుతున్న ఆసక్తి వలన తాము రాహుల్ కార్యక్రమాలను రూపొందించామని తెలిపారు. అదే సందర్భంలో అమెరికాలోని ఇతర నగరాలలో కూడా రాహుల్ గాంధీ సభలను ఏర్పాటు చేయాలనే తీవ్ర డిమాండ్ ఉన్నప్పటికీ సమయాభావం వలన డల్లాస్ నగరంలో మాత్రమే బహిరంగ సభ ఏర్పాటుకు ఎన్నారై కాంగ్రెస్ విభాగం ఆమోదించిందని పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి సందర్భంగా తెలిపారు.

## నూతన మార్కెట్ కమిటీని సన్మానించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



**మదనాపురం, మేజర్న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలోని నూతనంగా ఎన్నుకోబడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, డైరెక్టర్లను తహసీల్దార్ అబ్రహం లింకన్ లను మాజీ వ్యవసాయమార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ కొత్త కమిటీ కీ శుభాకాంక్షలు తెలుపి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ నారాయణ తో పాటు శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల వారిని నిజాం నిరంకుశ పాలకులుఏ విధంగా హింసించారో తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా ప్రపంచానికి తెలియజేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని మహబూబ్‌నగర్ శాసన సభ్యులు ఎన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ ,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఇందిర, జిల్లా రజక సంఘం గౌరవాధ్యక్షులు నర్సింహులు, పురుషోత్తం, మల్లేష్ ,దుర్గేష్, పాండు, సాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757